HISTORY
MAPS
T/M

UPSC CSE MAINS

NOTES OF

PALLAVI AKURATHI, IAS

AIR-55 (CSE-2008)

రేపటి విజేతలందరికీ శుభాకాంక్షలతో...

ఏ విజయాన్నైనా చాలా మంది కలిసికట్టుగా ప్రయత్నించినప్పుడే సాధించడం వీలవుతుంది. నేను కూడా ఐ.ఏ.ఎస్. సాధించడానికి మా అమ్మ నాన్నలు (శ్రీమతి ఆకురాతి భోగేశ్వరి, డా॥ ఆకురాతి కోదండరామయ్య) ఎంతగానో తోడ్పడ్డారు వారి కృషితో నా కృషిని కలుపుకుని ఈ విజయం సాధించాను. - **ఆకురాతి పల్లవి**

గత 8 సంవత్సరాల నుంచి ఎనలేని కృషితో పట్టుదలతో శ్రమించి ఇంగ్లీష్‌లో ఉన్న ఎన్నో పుస్తకాలను చదివి తనదైన శైలిలో తెలుగులోకి తర్జుమా చేసి తెలుగులోనే సివిల్స్ వ్రాసి విజయకేతనం ఎగురవేసిన **ఆకురాతి పల్లవి** ఎంతో కష్టపడి తయారు చేసి సంపాదించిన జ్ఞానాన్ని ఆమె వరకే పరిమితం కాకుండా మెటీరియల్ ద్వారా అందరికీ అందుబాటులోకి తెచ్చినందుకు వారికి కృతజ్ఞతలు.

అనువాదం చేసేటప్పుడు చాలా సమస్యలు ఎదురవుతాయి. ఎందుకంటే ఒక భాషా నిర్మాణం మరో భాషా నిర్మాణంతో పూర్తిగా సరిపోదు. అటువంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొని ఇంగ్లీషు నుండి తెలుగులోకి అతి సులభ పద్ధతిలో తర్జుమా చేసి ఆ మెటీరియల్‌ను తెలుగు మీడియం విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనే నా కోరికను మన్నించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

ప్రతి మనిషిలో అనంతమైన శక్తి దాగి ఉంటుంది. దానిని వినియోగంలోకి తెచ్చుకోవడంలోనే మనిషి విజయం ఆధారపడి ఉంటుంది. ఆ శక్తిని ఎవరైతే పూర్తిగా సద్వినియోగం చేసుకోగలుగుతారో వారే ఆకాశమే హద్దుగా విజయాలవైపు అడుగులు వేయగల్గుతారు.

అసహనంతో జరిగే ప్రయోజనమేమీ లేదు. ఓర్పువహించండి. విజయం మిమ్మల్ని తప్పక వరిస్తుంది. కావున మీ లక్ష్యానికి తగ్గట్టుగా పట్టుదలతో నిరంతరం శ్రమించండి. విజయం మీదే !

మంచి స్నేహితునిలా ఈ మెటీరియల్ ఎందరి మనసుల్లో తట్టి లేపి విజయపథం వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నాను.

గమనిక: గత 8 సంవత్సరాల నుండి ఎంతో శ్రమ పడి తయారుచేసుకోబడ్డ ఈ మెటీరియల్‌ను అందరికీ అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో ఉచితంగా ఈ మెటీరియల్‌ను **శ్రీనివాస జిరాక్స్ సెంటర్‌**లో ఇవ్వడం జరిగింది. కేవలం జిరాక్స్‌కైన మొత్తమునే చెల్లించి ఈ మెటీరియల్ పొందవచ్చు.


మీ ఉన్నతిని ఆశిస్తూ....

ఎ. మధుసూదన్ రెడ్డి, Civil Aspirant

ఇండియా
అవుట్‌లైన్

పల్లవి

INDIA
OUT LINE



1. పానిపట్
2. ధార
3. గుల్బర్గా (అహ్సానాబాద్)
4. ఇంద్రప్రస్థా
5. కాంగ్రా
6. చంపానేర్
7. హం-శం బజార్
8. అమర్‌కోట్
9. ఔరంగాబాద్ / ఖిర్కి
10. బీదరు

① పానిపట్ :

హర్యానా లో ఉన్న పానిపట్ పేరు వినగానే మూడు యుద్ధాలు గుర్తొస్తాయి. ఒకటవది క్రీ.శ. 1526 లో ఇబ్రహీం లోడీ ని ఓడించి బాబరు మొఘలు సామ్రాజ్య స్థాపనకు కారణమైనది. రెండవది క్రీ.శ. 1556 లో ఆదిల్షా సూర్ సేనాని హేము ని ఓడించి అక్బరు మొఘలు సామ్రాజ్యాన్ని పునః స్థాపితం చేసేందుకు తోడ్పడినది. మూడవది క్రీ.శ. 1761 లో అహ్మద్ షా అబ్దాలీ & మరాఠాలకి జరిగింది. ఇందులో మరాఠాల ఘోర పరాజయం పరోక్షంగా బ్రిటీషువారు బలపడేందుకు దోహదం చేసింది. పానిపట్ లో బాబరు నిర్మించిన ప్రసిద్ధ కాబూలీ బాగ్ మసీదు, ఇంకా ఇబ్రహీం లోడీ సమాధి ఉన్నాయి.

② ధార :

మధ్యప్రదేశ్ లో ఉంది. పరమార రాజు భోజుడు (క్రీ.శ. 11 వ శతాబ్దం) తన రాజధాని ఉజ్జయిని నుండి ధార్ కు మార్చాడు. ఇక్కడ 'భోజశాల' గా పేరొందిన 'సరస్వతీ కంఠాభరణ' మనే కళాకేంద్రాన్ని స్థాపించాడు భోజుడు. ఇక్కడే 'నవ సాహసాంక చరిత' ని పద్మగుప్త రాశాడు. ధనపాల్, విజ్ఞానేశ్వర వంటి గొప్ప పండితులు ఇక్కడే వెలిశారు. క్రీ.శ. 1305 లో అల్లాఉద్దీన్ ఖిల్జీ సేనాని మాల్వ రాజులను ఓడించడం లో ధార్ ఢిల్లీ సుల్తానత్ లో భాగమైంది.

③ గుల్బర్గా : (అహసనాబాద్)

ఇది కర్ణాటక రాష్ట్రం లో ఉంది. బహమనీ రాజ్యస్థాపకుడు హసన్ బీన్ క్రీ.శ. 1347 లో దీని రాజధాని చేశాడు. క్రీ.శ. 1425 లో అహ్మద్ షా రాజధాని బీదర్ తరలించేంత వరకు గుల్బర్గా నే రాజధానిగా వెలుగొందింది. ఇది వాస్తునిర్మాణాలకు ప్రసిద్ధి. గుల్బర్గా జామి మసీదు దక్షిణ భారత ఇస్లాం వాస్తు కు గొప్ప ఉదాహరణం. హసన్ గంగు, చాంద్ బీబీ, ఫిరోజ్ షా బహమని ల సమాధులు; సంగర మసీదు ఇక్కడి ప్రసిద్ధి చెందిన కట్టడాలు.

④ కిషన్ గఢ్ :

రాజస్థాన్ లో జైపూర్ కు అజ్మీర్ కు మధ్య ఉన్నది. ఇది చిత్రకళా పరిశ్రమకు ప్రసిద్ధి. క్రీ.శ. 1575 జోధ్‌పూర్ రాజులలో ఒకడైన కిషన్ సింగ్ చేత ప్రాంతం లో చిత్రకళా శైలి కి ఇది కేంద్రం. స్థాపించబడు. విలక్షణ రాజస్థాని చిత్రకళా శైలి ప్రసిద్ధి చెందింది. ఈ చిత్రాల్లో రాధాకృష్ణుల 'బనిఠాని' పొడవైన భాగాలు పొడవైన ముఖం, సాగిన కనుబొమ్మ, ఈ కిషన్ గఢ్ చిత్రకళాశైలి ప్రత్యేకతలు. ఈ శైలి సావంత్ సింగ్ (1748-64) కాలం లో ఉచ్ఛస్థితి లో ఉన్నది.

⑤ కాంగ్రా :

హిమాచల్ ప్రదేశ్ లోని కాంగ్రా అసలు పేరు త్రిగర్త. వైదిక కాలం లో ఇది జలంధర్ రాజ్య తూర్పు సరిహద్దు గా ఉండేది. మహమ్మద్ గజనీ క్రీ.శ. 1009 లో కాంగ్రా ని ఓడించాడు.

మొహమ్మద్ బిన్ తుగ్లక్ కాలం లో కాంగ్రా 'నాగర్ కోట్' గా పిలవబడి స్వాతంత్ర్యం పొందింది. అయితే ఫిరోజ్ షా తుగ్లక్ కాంగ్రా పై దాడిచేసి ఇచట జ్వాలాముఖి ఆలయాన్ని ధ్వంసం చేశాడు. ఖుర్రమ్ రాకుమారుని నేతృత్వం లో కాంగ్రా మొగలు రాజ్యం లో భాగం చేయబడింది. 'కాంగ్రా చిత్రకళాశైలి' ప్రసిద్ధి చెందింది, ఇది మొగలు చిత్రశైలి, స్థానిక శైలుల ప్రభావం గలది.

(6) చంపానేర్ :

గుజరాత్ లోని 'ఆధునిక పావగఢ్' యే మునుపటి చంపానేర్. గుజరాత్ ప్రసిద్ధ సుల్తాన్ మహమూద్ బేగఢా చంపానేర్ ను క్రీ.శ. 1484 లో పట్టుకున్నాడు. అయితే క్రీ.శ. 1535 లో హుమాయూన్ గుజరాత్ పాలకుడు బహదూర్ షా ని ఓడించడం లో చంపానేర్ మొగలుల వశమైంది. చంపానేర్ తిరిగి తాత్కాలికంగా తర్వాత అక్బరు నాటి ముజఫర్ షా ని ఓడించడం లో చంపానేర్ తిరిగి మొగలు సామ్రాజ్యం లో చేరింది.

(7) కాశీం బజార్ :

పశ్చిమ బెంగాల్ లోని ముర్షిదాబాద్ జిల్లా లో ఉంది. మధ్యయుగం లో ఇది ప్రముఖ

సిల్క్ ఉత్పత్తి కేంద్రం. ఇక్కడ సిల్క్ నేతగాళ్లు కూడా బాగా ఉండడం తో [illegible] విదేశీయులు సిల్క్ ఫ్యాక్టరీలు తెరిచారు. బెంగాలు నవాబు రాజధాని ముర్షిదాబాదు ఈ సమీపం లో ఉండడం వల్ల దీని ప్రాధాన్యత పెరిగింది. డచ్, బ్రిటిష్, ఫ్రెంచి ఫ్యాక్టరీలు ఇక్కడ ఉండేవి. ప్లాసీ యుద్ధానంతరం దీనిపై ఆంగ్లేయులు పట్టు సాధించారు. 1770 లోని తీవ్ర బెంగాలు క్షామం ఈ పట్టణం పై దారుణ ప్రభావం చూపింది.

⑧ అమర్ కోట్:

నేటి పాకిస్థాన్ లో ఉంది. అక్బరు చక్రవర్తి జన్మస్థలమిది. ఆశ్రయం కోసం హుమాయూన్ తిరుగుచుండగా అమర్‌కోట రాణా అతనికి ఆశ్రయం ఇవ్వడమే గాక భక్కర్, థట్టా లపై దాడికి సహాయం చేయడానికి కూడా అంగీకరించాడు. హుమాయూన్ అమర్‌కోట్ లో నెలపాటు ఉండి సింధ్ పై దాడికి మొగలు-రాజపుత్ర సేనలతో బయలుదేరాడు. దారిలో ఉండగా, క్రీ.శ. 1542 అక్టోబరు 15 న కొడుకు (అక్బరు) పుట్టినట్లు వార్త అందుకున్నాడు.

⑨ ఔరంగాబాద్:

మహారాష్ట్ర లోని ఔరంగాబాద్ అసలు పేరు "ఖిర్కీ". నిజాం షాహి రాజ్య రాజధాని గా ఉండేది. ఔరంగజేబు పేరు మీద ఔరంగాబాదు గా మారింది. ఔరంగజేబు ప్రభుత్వానికిది ప్రత్యేకమైన ముఖ్యనగరం గా ఉండేది. 'దక్షిణ' సామ్రాజ్యానికిది

కేంద్రం. ఈనాటికీ వస్త్రాల చేనేతలకు ప్రసిద్ధి.

ఔరంగజేబు భార్య "రాబియా-ఉద్-దౌరాని" సమాధి 1679 లో ఇక్కడ కట్టబడింది. ఇది తాజ్ మహల్ ను అనుసరించి కట్టబడడం చేత దీన్ని "దక్కని తాజ్ మహల్" అని అంటారు.


(10) బీదరు:

నేటి కర్ణాటక లో ఉన్న బీదరు మధ్యయుగం లో బహమనీ రాజ్య నాలుగు తరఫ్‌లలో ఒక దానికి రాజధాని. దీని దక్కని వాతావరణం, ఆరోగ్యకరమైన ప్రదేశంగా ఉండడం వల్ల అహ్మదషా కాలం లో బీదరు బహమనీ రాజ్య రాజధాని అయ్యింది. ప్రసిద్ధ మంత్రి మహమ్మద్ గవాన్ బీదరు లో పెద్ద మదరసా ను నిర్మించి గొప్ప గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసాడు. క్రీ.శ. 1526 ప్రాంతం లో బీదరు బరీద్ షాహీ పాలకుల చేతికి వెళ్లింది. క్రీ.శ. 1618-19 లో బీజాపూర్ పాలకులు బీదరు ను తమ రాజ్యం లో కలిపేసుకున్నారు.

ఇండియా
అవుట్‌లైన్

పల్లవి

INDIA
OUT LINE



1. చునార్
2. ద్వారసముద్ర / హళేబీడ్
3. ఫతేపూర్ సిక్రీ
4. గంగైకొండచోళపురం
5. జౌన్‌పూర్
6. కాలింజర్
7. లక్నౌతి / గౌర్
8. నాగపట్నం
9. రామేశ్వరం
10. క్విలాన్
11. సతారా
12. లాహోర్
13. ఉదయపూర్
14. వరంగల్

(1) **చునార్ :**

బెనారస్ కు నైరుతి దిశ లో గంగానది పై నిర్మించబడిన వ్యూహాత్మకమైన కోట చునార్. ఇది సైన్యాధిపతి మరణించగా ఆ విధవ లాడ్ మాలిక్ ను వివాహం చేసుకోవడం ద్వారా షేర్ ఖాన్ (భవిష్యత్ లో షేర్షా సూర్) ఈ కోట ను సంపాదించాడు. మొదట చక్రవర్తి హుమాయూన్ దీన్ని ఆక్రమించగా షేర్ ఖాన్ లొంగిపోవడం తో 1532 లో దీన్ని వదిలేశాడు. అయితే క్రీ.శ. 1537 లో మరోసారి హుమాయూన్ దీర్ఘ పోరాటం తర్వాత దీన్ని ఆక్రమించగా చివరికి షేర్ ఖాన్ చేతిలో పరాజయం పొంది చునార్ కోట ను వదిలేయాల్సి వచ్చింది.

(2) **ద్వార సముద్ర :**

కర్ణాటక రాష్ట్రంలో ఉన్న ద్వారసముద్ర హోయసాలుల రాజధాని. దీనికే హళేబీడు అనే పేరు కూడా ఉంది. ఇక్కడి హోయసాలేశ్వర ఆలయం హోయసాలుల వాస్తు, శిల్ప శైలికి ఉత్తమ ఉదాహరణ. అల్లాఉద్దీన్ ఖిల్జీ సైన్యాధిపతి మాలిక్ కఫూర్ ద్వారసముద్ర పై దండెత్తి వీరబల్లాలుడిని ఓడించగా బల్లాలుడు అపార ధనరాశులు చెల్లించి సామంతుడిగా ఉండడానికి అంగీకరించాడు. మహమ్మద్ బిన్ తుగ్లక్ కాలం లో మరోసారి ద్వారసముద్ర దాడికి, దండయాత్ర కు గురైంది.

(3) ఫతేపూర్ సిక్రీ :

ఇది ఉత్తరప్రదేశ్ లో ఆగ్రా సమీపం లో ఉంది. గుజరాత్ విజయం తర్వాత దాని స్మారకంగా విజయనగరమనే అర్థం లో 'ఫతేపూర్ సిక్రీ' నగరం నిర్మించబడింది. ఇది క్రీ.శ. 1571 - 1585 మధ్య అక్బర్ రాజధానిగా వెలుగొందింది. ఇది విభిన్న కార్ఖానాల తయారీ కేంద్రం. ఇక్కడ మొఘలు మినియేచర్ చిత్రాలు కూడా లభించాయి. ప్రసిద్ధ ఇబాదత్ ఖానాని క్రీ.శ. 1575 లో ఇక్కడ అక్బర్ నిర్మించాడు. జామి మసీదు, బీర్బల్ గృహం, పంచమహల్ బులంద్ దర్వాజా, జోధాబాయి గృహం మొదలైనవి ఇక్కడి ప్రసిద్ధ మొఘలు కట్టడాలు.

(4) గంగైకొండచోళపురం :

ఇది తమిళనాడు లో ఉంది. చోళరాజు రాజేంద్ర చోళుడు క్రీ.శ. 11 వ శతాబ్దం పూర్వార్థం లో తన గంగానది తీర ప్రాంతాలపై దండయాత్ర విజయాల చిహ్నంగా దీన్ని నిర్మించాడు. ఈ నగర సమీపం లో నీటి పారుదల ప్రయోజనార్థం 'చోళగంగం' అనే చెరువుని తవ్వించాడు. ఇక్కడి గంగైకొండచోళేశ్వర ఆలయం రాజరాజచోళుని తంజావూరు బృహదీశ్వరాలయానికి ఇక్కడి అనుకరణే. అయితే బృహదీశ్వరాలయం కన్నా ఇక్కడి ఆలయం లో శిల్పకళ పరిణతి ఎక్కువగా ఉంది. ఆలయ అలంకరణ, శిల్ప సౌందర్యం చాలా ఆకర్షిస్తుంది.

(5) జౌనపూర్ :

ఉత్తరప్రదేశ్ లో ఉంది. 'జౌనా' గా పేరొందిన మహమ్మద్ బిన్ తుగ్లక్ స్మృత్యర్థం ఫిరోజ్ తుగ్లక్ గోమతి నది ఒడ్డున నిర్మించిన నగరమిది. దీనిని కొందరు నగరం జమనపూర్ శిథిలాలపై దీని నిర్మించారని అంటారు. కొందరు ఈ జౌనపూర్ ని జమన్ పూర్ గానే పిలుస్తారు. తుగ్లక్ అధికారి గా చెరుదు పొందిన మాలిక్ సర్వార్ జౌనపూర్ లో షర్కీ సుల్తానులను స్థాపించాడు. షర్కీ వంశం కాలం లో ఇది ప్రముఖ విద్యాకేంద్రం గా భాసిల్లింది. అటాలాదేవి మందిరాన్ని మార్పుచేసి అటాలామసీదు నిర్మించడం.

(6) కాలింజర్ :

ఉత్తర ప్రదేశ్ లో ఉంది. బుందేల్ ఖండ్ చందేలుల రాజ్యం. దుర్భేద్యమైన కోటగా ప్రసిద్ధి. మహమ్మద్ ఘజనీ కి లొంగిపోయింది. తర్వాత కుతుబుద్దీన్ ఐబక్ క్రీ.శ. 1202 లో ఆక్రమించాడు. కాని త్రైలోక్యవర్మ తిరిగి తన ఆధిపత్యం స్థాపించాడు. షేర్షా సూర్ ఈ కోటని ముట్టడించగా ఫిరంగి వెనక్కి పేలి దెబ్బ గాయాలతో మరణించాడు. కాలింజర్ పాలకుడు రాజా రామచంద్ర అక్బరు కు లొంగిపోయాడు. కాలింజర్ ఆక్రమణ భారతీయ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కలిగివుంది.

(7) లక్నౌతి : (గౌర్)

ప్రస్తుత బంగ్లాదేశ్ లో ఉంది. లక్నౌతి కి గౌర్ అనే పేరు కూడా ఉంది. మహమ్మద్ ఘోరీ సేనాని భక్తియార్ ఖిల్జీ నదియా విజయానంతరం ఈ గౌర్ ను తన రాజధానిగా చేసుకున్నాడు. ప్రసిద్ధ వైష్ణవ భక్తి ఉద్యమకారుడు చైతన్యుడు గౌర్ లో కొంతకాలం గడిపాడు. బెంగాల్ లో ప్రసిద్ధి చెందిన బారా సోనా మసీదు గౌర్ లోనే ఉంది. దీన్ని నుస్రత్ షా 1526 లో నిర్మించాడు. 1570 లో తాండ గౌర్ కు బదులుగా బెంగాల్ రాజధాని అయ్యింది.

(8) నెగపటం : (నాగపట్టినం)

తమిళనాడు లో ఉంది. మధ్యయుగం లో తూర్పుతీరం లో ఇది ముఖ్య రేవు పట్టణం. కాలికో, మిరియాలు ఇక్కడి నుండి మలక్కా కు ఎగుమతి అయ్యేవి. క్రీ.శ. 16వ శతాబ్దంలో పోర్చుగీసు వారు ఇక్కడ తమ స్థావరం స్థాపించారు. పోర్చుగీసు వారు ఇక్కడ నుంచి తొలగింపబడ్డాక క్రీ.శ. 17వ శతాబ్దంలో నాగపట్టినం లో డచ్ వారు తమ వర్తక కేంద్రాన్ని ఏర్పరిచారు. క్రీ.శ. 1700 లో నెగపటం మద్రాసు నగరమంత వైభవంగా ఉండేదట. ఇటీవల సునామీ కి అత్యధికంగా దెబ్బతిన్నది.

(9) రామేశ్వరం :

రామేశ్వరం గల్ఫ్ ఆఫ్ మన్నార్ లో ఉంది. ఇక్కడ గల మహాదేవాలయం చాలా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయం గోపురాలు, స్తంభాల మండపాల తో అలరారుతుంది. అద్భుతమైన శిల్ప కళలో

అతని సైన్యం మెగాలిక్ కష్టాల రాష్ట్రాలపై గూడా
దాడి చేయడని ఇక్కడ దేవాలయాల ధ్వంసం
చేసి అలెగ్జాండర్ సేన మగధ నిర్లక్ష్యించారని
అంటారు. అయితే కె.ఎస్. లాల్ వంటి
చరిత్రకారులు ఈ భావాన్ని అంగీకరించడం లేదు.

(10) క్విలోన్:

కొల్లం లేక క్విలోన్ కేరళ రాష్ట్రం
అరేబియన్ సముద్ర తీరాన దక్షిణ కొనలో ఉన్న నగరం
లో రవివర్మ లాంటి పెయింటర్ తెలుగు చిత్ర కారులు
ఉండేవారు. ఇబన్ బటూటా ప్రకారం ఇదొక ముఖ్యమైన
సమకాలీనంగా కీర్తించాడు. క్విలోన్ లో ముస్లిం
వర్తక సంఘాల, క్రైస్తవ మతస్థుల కేంద్ర
ప్రాముఖ్యంగా ఉండేవారని తెలుస్తుంది. క్విలోన్ నుండి
చైనా వర్తకులు క్విలోన్ నుండి చైనా, మలక్క,
సుమత్రా లకు వెళ్ళేవారు. విదేశీయులు ఇక్కడ వర్తక
కేంద్రం ఏర్పాటు చేసుకున్నారు. క్విలోన్ నుండి మిరియాలు,
దాల్చిన ఎగుమతి అయ్యేవి.

(11) సతారా:

సతారా మహారాష్ట్రలో ఉంది. ఇది ఒక
చారిత్రక కోట. శివాజీ దీన్ని ఆక్రమించాడు.
తర్వాత కాలంలో రాయగఢ్ కోట, జింజీ కోటలు
ఆక్రమింపబడడంతో రాజారామ్ ఈ సతారాను
తన రాజధానిగా చేసుకొని బలమైన సైన్యం ఎదురు
చూశాడు. కాని క్రీ.శ. 1699 లో సతారా గూడా

ఔరంగజేబు సేనలచే ఆక్రమించబడింది. సతారా కోటలో సైన్యం వీరోచితంగా ఎదుర్కొని ప్రతిఘటించింది. డల్హౌసీ రాజ్య సంక్రమణ సిద్ధాంతం క్రింద కలిపివేసిన ప్రాంతాల్లో ఈ సతారా కూడా ఒకటి.

(12) **తరైన్ :**

తరైన్ హర్యానా లో ఉంది. కొందరు దీన్ని కర్నాల్ - థానేశ్వర్ ల మధ్య కొందరు భటిండా - సిర్సాల మధ్య గుర్తించగా కొందరు దీన్ని తరావ్రా గా గుర్తిస్తున్నారు. ఇక్కడ మహమ్మద్ ఘోరీ & పృథ్వీరాజ్ ల మధ్య క్రీ.శ. 1191, 1192 లలో రెండు యుద్ధాలు జరిగాయి. మొదటిసారి పృథ్వీరాజ్ గెలిచాడు. పృథ్వీరాజ్ చౌహాన్ రెండవ యుద్ధంలో ఓడి ప్రాణాలు కోల్పోయాడు. ఈ విజయం భారతదేశం లో ముస్లిం సామ్రాజ్య స్థాపనకు నాంది పలికింది. ఇల్టుట్మిష్ ఇక్కడే క్రీ.శ. 1216 లో యల్దజ్ ను ఓడించాడు.

(13) **ఉదయపూర్ :**

మేవార్ రాణా ప్రతాప్ సింహ్ కొత్త రాజధాని ఉదయపూర్. అక్బర్ దీనిని ఆక్రమించగా రాణా ప్రతాప్ దీన్ని తిరిగి తన వశం చేసుకున్నాడు. తర్వాత ఔరంగజేబు దీన్ని ఆక్రమించి ఇక్కడి ఆలయాలు ధ్వంసం చేశాడు. ఉదయపూర్ లో రాణి గమలు ఉన్నాయి. ఇక్కడి గోల్-మండల్ ఆలయం అద్భుత వాస్తుకళాఖండం. ఆగ్రా లో నూర్జహాన్ నిర్మించిన ఇతిమాదుద్దౌలా సమాధి ఈ గోల్ మండల్ ఆలయాన్ని పోలి ఉంటుంది. డల్హౌసీ రాజ్య సంక్రమణ సిద్ధాంతం లో ఆక్రమించిన సంస్థానాల్లో ఈ ఉదయపూర్ కూడా ఒకటి.


(14) వరంగల్:

ఏకశిలానగరం, ఓరుగల్లు గా కూడా పిలువబడే వరంగల్లు కాకతీయుల రాజధాని. కాకతీయుల వేయిస్తంభాల గుడి, రామప్ప - లాంటి చెరువులు ఇక్కడ ప్రసిద్ధి చెందాయి. మాలిక్ కఫూర్ వరంగల్ పై దాడిచేసి అపార ధనరాశుల్ని తెచ్చాడు. తర్వాత ఘియాసుద్దీన్ తుగ్లక్ వరంగల్లు ని కూలిచి ఢిల్లీ సుల్తానేట్ లో భాగం గా చేసి దానికి 'సుల్తానపూర్' అని పేరు పెట్టాడు. ఈ వరంగల్ రాజ్య పతనంతో తెలంగాణ ముస్లిం రాజ్యం అయిపోయింది.

ఇండియా
అవుట్‌లైన్

పల్లవి

INDIA
OUT LINE



1. దేవగిరి (దౌలతాబాద్)
2. హంపి
3. మసులిపటం
4. తలకాడ్
5. చిట్టగాంగ్ (Sudkawar)
6. చిత్తోర్
7. బీజాపూర్
8. డయ్యూ
9. శ్రీరంగపట్నం
10. ససారం

(1) దేవగిరి (దౌలతాబాద్) :

మధ్యయుగ రచయితల [illegible] ప్రకారం దేవగిరి భిల్లముని (12 వ శతాబ్దం) చేత స్థాపించబడి అతని రాజధానిగా ఉండేది. అల్లావుద్దీన్ ఖిల్జీ దేవగిరి పై దండెత్తి జయించాడు. మాలిక్ కఫూర్ దేవగిరి పాలకుడు రామచంద్రదేవుని బందీగా ఢిల్లీ తీసుకెళ్లగా తన సామంతునిగా దేవగిరి పాలించేలా అతన్ని అల్లావుద్దీన్ విడుదల చేశాడు. తర్వాత శంకరదేవుడు సుల్తాన్ కు వ్యతిరేకం అయ్యాడు. ముబారక్ ఖిల్జీ దేవగిరి ని తన నియంత్రణలోకి తెచ్చాడు. మహమ్మద్ బిన్ తుగ్లక్ తన రాజధాని దేవగిరి కి మార్చి దానికి దౌలతాబాద్ అని పేరుపెట్టాడు. ఈ ప్రయత్నం విఫలమై తిరిగి రాజధాని ఢిల్లీ చేరింది.

(2) హంపి : తుంగభద్ర నది ఒడ్డున బెంగళూరుకు దాదాపు 350 కి.మీ దూరంలో ఉంది. కర్ణాటక లోని హంపి లోని ఒకప్పటి రాజనగరు 'విజయనగరం' (క్రీ.శ 1336-1565) శిథిలాలు కనిపిస్తున్నాయి. కొన్ని భవంతుల పునాది ప్లాట్‌ఫాంలు మినహా నాటి వైభవమేదీ మిగల్లేదు. విఠలా బాటు రాజు గెలుపు మందిరాల పునాది ప్లాట్‌ఫాం లేదా సింహాసన ప్లాట్‌ఫాం అని భావిస్తున్నారు. వేస దిబ్బ విజయ గృహం అంటారు. పద్మమహలు, గజశాల వంటివి ఇక్కడి ఇతర లౌకిక కట్టడాలు. హజారా రామాలయం, విఠలస్వామి ఆలయం, పంపాపతి ఆలయం ఇక్కడి ప్రసిద్ధ దేవాలయాలు.

(3) మసూలీపట్నం :

మొఘలుల కాలంలో భారతదేశ ప్రముఖ ఓడరేవుల్లో మసూలీపట్నం ఒకటి. ఆధునిక ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నమే ఈ మసూలీపట్నం. క్రీ.శ. 1605 లోనే డచ్ వారు ఇక్కడ ఫ్యాక్టరీ స్థాపించారు. గోల్కొండ సుల్తాన్ ఆంగ్లేయులకు కొద్దిపాటి సుంకాలు చెల్లించి ఈ రేవులో స్వేచ్ఛా వర్తకం చేసుకోవచ్చని అనుమతి ఇచ్చాడు. ఇక్కడ ఫ్రెంచి స్థావరం క్రీ.శ. 18 వ శతాబ్దం ఆరంభంలోనే ఏర్పడింది.

(4) తలకాడ్ :

ఈ తలకాడ్ కావేరి నది తీరంలో ఇసుకలో కూరుకుపోయింది. ఇది పశ్చిమ గాంగుల రాజధానిగా ఉండేది. హరివర్మ తన రాజధానిని కోలార్ నుండి ఈ తలకాడ్‌కు మార్చాడు.

(5) చిట్టగాంగ్ :

1. ప్రస్తుతం ఇది "చటగాంగ్" గా పిలువబడుతుంది. ఇది బంగ్లాదేశ్‌లో ఉంది.

సూర్యసేన్ చిట్టగాంగ్ ఆయుధాగార ముట్టడి

2. భౌగోళికంగా తన ఉనికి వల్ల [illegible] ఇది గొప్ప వర్తక కేంద్రంగా విరాజిల్లింది.
3. క్రీ.శ. 1415 నుండి 1418 వరకు గణేశ్ రాజుకు రాజధానిగా ఉంది. తర్వాత ఇది అరకాన్ రాజు ఏలుబడిలోకి వెళ్లింది.
4. మొఘల్ జనరల్ షాయిస్తా ఖాన్ దీనిని [illegible] ఏలుబడిలోకి తెచ్చాడు.

6. చిత్తోర్: 1. "గంభీర" నది ఒడ్డున, ఉదయపూర్ కు సమీపంలో ఉన్న చిత్తోర్ మేవార్ రాజ్యానికి అధికార కేంద్రంగా వర్ధిల్లింది.

2. మధ్యయుగంలో 'చిత్తోర్' కోట ముస్లిం దురాక్రమణదారుల లక్ష్యస్థానంగా ఉండేది

3. అల్లా ఉద్దీన్ ఖిల్జీ మేవాడు రతన్ సింగ్ నుంచి వశపరచుకొని దాని పేరును ఖిజ్రాబాద్ గా మార్చాడు

4. చరిత్రలో సుప్రసిద్ధి చెందిన పద్మావతి తో కలిసి జౌహారు చేసుకున్నారు

5. అక్బర్, రాణాసంగా నుండి స్వల్ప కాలం లోనే అధీనంలోకి తెచ్చుకున్నాడు

7. ~~రాయిచూర్: దేవగిరి: దేబల్ (Debal)~~ బీజాపూర్:

1. భీమ, కృష్ణా నదుల సంగమ స్థానం వద్ద గల బీజాపూర్ ప్రస్తుత కర్ణాటక రాష్ట్రంలో ఉన్నది.

2. 10,11 శతాబ్దాలకు చెందిన కల్యాణి చాళుక్యులు ~~మధ్యయుగానికి చెందిన ఆదిల్ షాహీలు~~ దీని నిర్మించారు. ~~రాజధానిగా~~ ఉన్న దీనిని 'విజయపూర్'గా పిలిచేవారు

3. 14వ శతాబ్దంలో బహమనీ రాజ్యంలో భాగంగా ఉండేది

4. బహమనీ రాజ్యం పతనం చెందాక యూసుఫ్ ఆదిల్ షా 1489లో బీజాపూర్ ను స్వతంత్ర రాజధానిగా ఏర్పాటు చేశాడు

5. 1686లో ఔరంగజేబు బీజాపూర్ రాజ్యాన్ని మొగల్ సామ్రాజ్యంలో కలిపివేశాడు.

8. డయ్యూ :- 1. గుజరాత్ పాలకుల పాలనలో ఉన్న పోర్చుగీసు వారి ప్రసిద్ధిగాంచిన రేవు పట్టణం.

~~2. ప్రస్తుతం ఇది కేంద్ర పాలిత ప్రాంతం.~~

2. గుజరాత్ పాలకుల కాలంలో దీనిని 'దీవబందర్' గా పిలిచేవారు

3. బహదూర్ బేగ్రా (Begra) దీనిని పోర్చుగీసు వారికి ఇచ్చాడు (స్థావరాల ఏర్పాటుకు)

4. 1961లో భారత ప్రభుత్వం పోర్చుగీసు చర్య ద్వారా డయ్యూను పోర్చుగీస్ వారి నుండి స్వాధీన పరచుకుంది.

5. 1962లో 12 రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా కేంద్రపాలిత ప్రాంత హోదాను పొందినది.

9. శ్రీరంగపట్నం (1) కర్ణాటక రాష్ట్రంలో మైసూరుకు సమీపాన కావేరి నది ఒడ్డున ఇది ఉన్నది.

(2) 12వ శతాబ్దానికి చెందిన శ్రీ రంగనాథ స్వామి temple పేరున శ్రీరంగపట్నంగా పేరుగాంచిన దీనిని బ్రిటిష్ వారు "శ్రీరంగపట్నం" గా పిలిచేవారు. సెరింగపటం

ఆ క్షేత్ర స్థలం.

3. ~~1616లో వడయార్~~ 1454లో విజయనగర రాజులు ఇక్కడ కోట నిర్మించారు.

4. 1616లో మైసూర్ వడయార్ రాజ వంశీయులకు ఇది రాజధానిగా ఉండేది.

5. హైదర్ అలీ మైసూర్ వడయార్ ఓడించిన అతని ఆధీనంలోని, తర్వాత టిప్పుసుల్తాన్ అను పేరు గల ఫ్రెంచి విప్లవంతో స్ఫూర్తి పొందిన టిప్పు తన 'Tree of Liberty'ని నాటాడు.

6. నాల్గవ ఆంగ్లో-మైసూర్ యుద్ధంలో శ్రీరంగపట్నం వద్ద టిప్పుసుల్తాన్ ఆంగ్లేయుల చేతిలో హతమయ్యాడు


7.

10. ససారామ్ : ప్రస్తుతం ఇది బీహార్ రాష్ట్రంలో రోహ్‌తాస్ జిల్లా కేంద్రంగా ఉంది. గంగానదికి ఉపనది అయిన 'సోన్' (SONE) నది ఒడ్డున ఉన్నది.

2. 1540లో హుమాయున్‌ని ఓడించి రెండవ ఆఫ్ఘన్ సామ్రాజ్యాన్ని స్థాపించిన షేర్షాసూర్ జన్మస్థలంగా ప్రఖ్యాతి గడించింది

3. షేర్షా తన సమాధిని ఇక్కడే నిర్మించాడు. ఇది సరస్సు మధ్యన ఎత్తైన అష్టభుజాకారంలో ఉన్న అద్భుతమైన కట్టడం. ఇండో-ఇస్లాం వాస్తుకళకు మంచి ఉదాహరణ.

4. ససారాములో అశోక చక్రవర్తి శిలాశాసనం కూడ బయటపడింది.



1. బూర్జహోం ✓
2. శ్రీనగర
3. గుఫ్క్రాల ✓
4. ఘలిగాయ (Ghaligai)
5. సరాయఖోలాం
6. కిలే గుల మొహమ్మద్
7. మెహ్రగర్హ్ ✓
8. చిరండ్ ✓
9. దౌజలిహాదింగ
10. శరుతరు
11. మరకడోల

కొత్త రాతి యుగ ప్రాంతాలు

① బుర్జహోం :

- బుర్జహోం పదానికి 'పుట్టుక యొక్క స్థలం' లేదా 'జన్మస్థలం' (the place of birth) అని అర్థం.
- ఇది శ్రీనగర్ కు 16 కి.మీ. (వాయువ్య దిశలో) దూరంలో ఉంది.
- ఇక్కడ కొత్త రాతియుగ నివాస పొరలు రెండు బయల్పడ్డాయి. మొదటిది క్రీ.పూ. 2920 ప్రాంతానికి చెందింది. కాగా రెండవది క్రీ.పూ. 1700 ప్రాంతానిది.
- తొలినాటి ప్రజలు శంఖు ఆకార పైకప్పు గల 'గుంటల్లో' నివసించారని తెలుస్తుంది. ఎముకలతో చేసిన పలు పరికరాలు లభించాయి.
- రెండవ దశలో మట్టి ఇళ్లు కన్పిస్తాయి.
- ఇక్కడ పెంపుడు కుక్కల్ని వారి యజమానులతో కలిపి పాతిపెట్టడం ఆశ్చర్యంగా కన్పిస్తుండటం విశేషం.

② శ్రీనగర్ :

-

③ **గుఫ్క్రాల్ :**

- గుఫ్క్రాల్ పదానికి 'కుమ్మరి వారి గుహ' అని అర్థం.
- ఇది శ్రీనగర్ కు 41 కి.మీ. దూరం లో నైరుతి దిశలో ఉంది. (south-west)
- ఇక్కడి నవీనశిలాయుగ ప్రజలు వ్యవసాయం, పశుపోషణ మచ్చిక చేసుకోవడం మొదలు చేశారు.
- మూడు దశల నివాసాలు కనిపిస్తాయి.
- గోధుమ, బార్లీ మొదటి నుంచి కనిపిస్తాయి.
- మెరుగు లేని బూడిద రంగు మృణ్మయ పాత్రలు ఇక్కడ దొరికాయి.

④ **ఘాలిగాయ్ : Ghaligai**

- ఇది స్వాత్ లోయ లోని ప్రాంతం.
- ఇక్కడ నవీనశిలాయుగ నాగరికత క్రీ.పూ. 2970 – 2920 ప్రాంతానికి చెందింది.
- మెరుగు లేని చేతి తో తయారు చేసిన మృణ్మయ పాత్రలు తొలి దశలో దొరికాయి.
- తర్వాతి దశల్లో రంగు వేయబడ్డ మృణ్మయ పాత్రలు లభించాయి.

⑤ **సరాయ్ ఖోలా :**

- ఇది పోట్వార్ పీఠభూమి మీద సింధు నది కి తూర్పుగా తక్షశిల సమీపం లో ఉంది.
- ఇక్కడి నవీనశిలాయుగ స్థావరాలు క్రీ.పూ. 3000 – 2500 ప్రాంతానికి చెందినవి.
- ఇక్కడ రాతి గొడ్డళ్ళు, మెరుగు లేని ఎరుపు - గోధుమ

రంగు పూసిన మట్టి పాత్రలు లభించాయి.

- ఇక్కడ మట్టి పాత్రలన్నీ దాదాపుగా చేతితో తయారు చేయబడ్డవే.
- ఇక్కడ మట్టి పాత్రలపై చుట్టుచుట్టిన జంతు చిత్రాలు గా ఉన్నాయి.

కిలే గుల్ మొహమ్మద్:-

- కిలేగుల్ మొహమ్మద్ క్వెట్టా కు రెండు మైళ్ళ దూరంలో ఉంది.
- ఇక్కడ అవశేషాలన్నీ క్రీ.పూ 4400 - 4100 కాలానికి చెందినవి.
- నాలుగు దశలుగా ఇక్కడ కనిపిస్తాయి.
- మొదటి దశలో పెంపుడు జంతువుల ఎముకలు, రాతి-ఎముకల పనిముట్లు బయటపడ్డాయి.

రెండవ దశలో చేతితో చేసిన మట్టి పాత్రలు దొరికాయి.

మూడవ దశలో కుమ్మరిచక్రం మీద చేసినవి, చేతితో చేసినవి రెండు రకాలవి నలుపు / ఎరుపు రంగులో పైపై వేయబడిన మట్టిపాత్రలు దొరికాయి.

I - సెరామిక్ పూర్వకాలపు మొదటి దశ

II - సెరామిక్

III - ఛాల్కోలిథిక్

IV -

(7) మెహర్‌గర్ :

- ఇది పాకిస్తాన్ లోని బెలూచిస్థాన్ లో ఉంది.
- భారత ఉపఖండం లో క్రీ.పూ. 7000 ప్రాంతానికి చెందిన కొత్తరాతియుగ ప్రాంతం ఇది ఒక్కటే, ప్రస్తుతానికి తెలిసినంత వరకూ.
- మన ఉపఖండం లో తొట్టతొలి వ్యవసాయదారుల జీవనం ఇక్కడే కన్పిస్తుంది. ఇది గోధుమ, బార్లీ మీద, పశువులు, గొర్రెలు, మేకలు మీద ఆధారపడింది.
- రెండు-మూడు దశల్లో నివాసాల వ్యాప్తి, అనేక కంపార్ట్‌మెంట్లు గల నిర్మాణాలు కన్పిస్తున్నాయి. ఇవి ప్రధానంగా ధాన్యాగారాలు లేదా స్టోర్‌రూంలుగా ఉన్నాయి.
- చివరి పొరల్లో / పైపై పొరల్లో లోహ విజ్ఞాన (metallurgy) ఆరంభం కన్పిస్తుంది. జంతువుల, స్త్రీల టెర్రకోట బొమ్మలు లభిస్తున్నాయి.

(8) చిరండ్ :

- ఇది పాట్నా కు 40 కి.మీ. దూరం లో (పశ్చిమ దిశ లో) ఉంది, గంగానది కి ఉత్తరాన ఉంది.
- కాశ్మీరు ప్రాంతాలు గాక భారతదేశం లో కొత్త రాతియుగ నాగరికతా ఎముకల పనిముట్లు గణనీయంగా లభించిన ముఖ్య ప్రదేశం ఇదొక్కటే.
- వెదురు, మట్టి తో చేసిన గుడిసెల లో చిన్న గ్రామం గా ఇక్కడి నివాసం కన్పిస్తుంది.

• చేతితో తయారు చేసిన మట్టి పాత్రలున్నాయి.

• వరి పొట్టు, చేపల ఎముకలు ఈ ప్రజల ఆహారపు అలవాట్లని వివరిస్తాయి.

(9) దౌజలి హేడింగ్ : Daojali Hading

• అస్సాం లోని ఉత్తర కచ్చర కొండల్లో ఉంది.

• కొత్తరాతియుగ రాతి పనిముట్లు, శిలాజ కలప దొరికాయి.

• రాతి గొడ్డళ్లు, చెక్కే పరికరాలు మొ॥ దొరికాయి.

• చేతితో చేసిన బూడిద రంగు నుండి లేత ఎరుపు రంగు వరకు గల మృణ్మయపాత్రలు లభించాయి.

(10) సరుతరు :


• ఇది అస్సాం, మేఘాలయ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం లో ఉంది.

• ఈశాన్య ప్రాంతం లోని కొత్తరాతి యుగ కేంద్రాలు సాధారణంగా మెరుగు (పదును) పెట్టిన దీర్ఘచతురస్రాకారపు గొడ్డలి లాగా (butt) కలిగిన రాతి గొడ్డళ్లు ప్రత్యేకంగా కలిగి ఉన్నాయి.

• వైవిధ్యం లేని (crude) బుట్ట (basket) ముద్రలు గల మృణ్మయ పాత్రలు లభించాయి.

(11) మరకదొల :

•



1. ఉట్నూరు
2. కొడేకల్
3. తెక్కలకోట
4. మస్కి
5. సంగనకల్లు
6. పాలవాయ్
7. బ్రహ్మగిరి
8. టి. నర్సీపూర్
9. హెమ్మిగె
10. పైయంపల్లి
11. నాగార్జునకొండ
12. బుర్జహోమ్
13. Kucha


దక్షిణ భారతదేశ కొత్త రాతియుగ సాంస్కృతిక లక్షణాలు:

- గోదావరి కి దిగువ ప్రాంతం లో జీవించారు.
- వీరు రాతి నాగళ్లను ఉపయోగించారు కాబట్టి వీరికి తృణ ధాన్యాలను పండించడం వచ్చని తెలుస్తుంది.
- దక్షిణ భారత కొత్త రాతి యుగ కేంద్రాలు క్రీ.పూ. 2000 నుండి 1000 సంవత్సరాల మధ్య కాలానికి చెందినవి.
- వీరు పశుపాలకులు కూడా. గుంజలు నాటి, దడులు కట్టి పశువుల దొడ్లు ఏర్పాటు చేసుకొని, వాటి చుట్టూరా నివాసం ఏర్పర్చుకొనే వారు. రుతువు ప్రకారం బట్టి నివాస స్థానాలు మారుతుండేవి. ఇలా నివాసాల్ని మార్చేటప్పుడు పాత నివాసాల్ని పూర్తిగా తగుల బెట్టేసేవారు. ఇలాంటి బూడిద దిబ్బలూ, నివాసస్థానాలూ ఇక్కడ లభిస్తున్నాయి.
- వీరు రాతి గొడ్డళ్లనే కాకుండా ఒక రకమైన రాతి కత్తులను వాడారు.

ఇండియా
అవుట్‌లైన్

పల్లవి

INDIA
OUT LINE



1. చన్హుదారో
2. కాళిబాంగన్
3. లోథాల్
4. రంగపూర్
5. ధోలవీర
6. సుర్కొటాడా
7. మేఘం ×
8. భగత్రవ్ ×
9. అమ్రి
10. బనావలి

① **చన్హుదారో:**
- పూసల తయారీ కేంద్రం, సిరా పాత్ర
- పిల్లిని వెంటాడుతున్న కుక్క కాలిముద్రలు బయటపడ్డాయి.

- చన్హుదారో మొహంజదారో కు దాదాపు 160 కి.మీ. దూరంలో ఆగ్నేయంగా ఉంటుంది. సింధునది పై సింధ్ లో ఉంది.
- ఇక్కడ సింధు నాగరికతా ప్రవాహాల పొరలు క్రీ.పూ. 2600 నుండి 2200 మధ్యకాలానివిగా భావిస్తున్నారు.
- ఇది బొమ్మలు, మృణ్మయపాత్రలు వంటి వాటి తయారీ కేంద్రంగా కన్పిస్తుంది.
- Mackay పండితుడు ఇక్కడ లిప్‌స్టిక్ (పెదాల రంగు) వాడకాన్ని సూచించే ఆధారాలున్నాయన్నారు.
- పూసల తయారీదారులు వాటికి వంపు తిరిగిన ఇటుకల్ని (curved bricks) వాడిన ఒకే ఒక్క సింధునాగరికతా కేంద్రం చన్హుదారో.
- citadal దుర్గం/కోట లేని నగరం ఇదొక్కటే.

② **కాలిబంగన్:**
- హరప్పా నాగరికతలోని ఆరు గొప్ప నగరాల్లో కాలిబంగన్ ఒకటి.
- ఇది రాజస్థాన్ ~~[illegible]~~ ఉంటుంది.
- ఈ నగరంలో టెర్రస్ సాగు చేయబడింది.
- ఇక్కడ బయల్పడిన ఇటుక ప్లాట్‌ఫాం లను నూర్పిడి కళ్లాలుగా ధాన్యాగారాలుగా తలుస్తారు.
- హరప్పా పూర్వ దశ, హరప్పా దశ రెండూ ఇక్కడ కన్పిస్తాయి.
- ఘగ్గర నది ఒడ్డున రాజస్థాన్ లో ఉంది.
- కాలిబంగన్ అంటే నల్లని గాజులు
- ఇక్కడ ముఖ్య అవశేషాలుగా "దున్నిన (furrowed land) నేల", ఒంటె ఎముకలు, fire alter లను చెప్పుకోవచ్చు. అగ్నికుండాలు
-

③ లోథాల్

- కాంబే గల్ఫ్ సమీపాన భోగ్వా నది ఒడ్డున గుజరాత్ లో ఉంది.
- ప్రథమ మానవ నిర్మిత పోర్టు, ఒక డాక్ యార్డు బయల్పడ్డాయి.
- పూసల తయారీ కేంద్రం. వరి పొట్టు, చదరంగం ఆట, fire alters వంటివి బయల్పడ్డాయి.
- ఉమ్మడి సమాధులు (joint burial) ఉండడాన్ని కొందరు సతి ఆచార చిహ్నం గా చెప్తున్నారు.
- లోథాల్ సింధు నాగరికతా కాలం లో రేవుపట్టణమని S.R. రావు అభిప్రాయపడ్డారు.
- లోథాల్ ప్రజలు వరి పండించారు.

④ రంగపూర్ :

- సౌరాష్ట్ర ద్వీపకల్పం లో గల ఈ ప్రాంతం సింధు నాగరికతా కేంద్రాల్లో ఒకటి.
- డ్రైనేజీ నిర్మాణం లో రంగపూర్, హరప్పా నగరాల మధ్య సామ్యం ఉంది.
- హరప్పా నాగరికత కు బౌద్ధ యుగానికి మధ్యగల కాల వివరాలు రంగపూర్ వల్ల తెలుస్తాయి.
- మొహెంజొదారో మాదిరిగా కాక రంగపూర్ లో హరప్పా నాగరికత సమూల పతనం పొందిన తర్వాత హరప్పా నాగరికత అనంతర (post-Harappa) దశ ను కూడా చూసింది.

(5) ధోలవీర :

- ఇది బిష్ట్ చే త్రవ్వబడినది
- గుజరాతు లోని రాన్ ఆఫ్ కచ్ ప్రాంతం లో ఈ సింధునాగరికతా కేంద్రం/ ప్రాంతం ఉంది.
- ఈ నగరానికి మూడు భాగాలున్నాయి.
- ఇది ఏడు సాంస్కృతిక దశల్ని ఆవిష్కరిస్తుంది.
- ధోలవీర లో విలక్షణమైన నీటి నిర్వహణా సదుపాయాలు కన్పిస్తుండటం విశేషం.
- మూడు భాగాలుగా విభజింపబడిన నగరం ఇది ఒక్కటే.
- పౌర అవసరాల కోసం వాడబడిన హరప్పా నాగరికతకి చెందిన అతిపెద్ద శాసనం(inscription) ఇక్కడ దొరికింది.
- గుర్రం అవశేషాలు, ఒక స్టేడియం, mangoose (ముంగిస) రాతి శిల్పం దొరికాయి.

(6) సుర్కొటాడా :

- గుర్రాల ఎముకలు, పూసల తయారీ కేంద్రాలు ఇక్కడ బయట పడ్డాయి.
- ఇది గుజరాతు లోని కచ్ ప్రాంతం లో ఉంది.
- ఈ సింధునాగరికతా కేంద్రాన్ని 1970-75 ప్రాంతం లో J. P. జోషి త్రవ్వకాలు జరిపి వివరాలు అందించారు.
- ఇక్కడ కుండ pot burials బయల్పడ్డాయి.
- ఈ ప్రాంతం లో మూడు దశల హరప్పా నాగరికత అవశేషాలు కన్పిస్తున్నాయి.
- సుర్కొటాడా లో సింధునాగరికత మట్టి ఇటుకలు, mud-lump లతో కూడిన కోటగోడల నిర్మాణం తో ప్రారంభమైంది. ఇందులోని దుర్గం ఎత్తైన ప్లాట్‌ఫాం మీద కట్టబడింది.
- దీర్ఘ చతురస్రాకార ప్లాను కలిగిన నివాస వసతులు సైతం ఈ కోట లోపల ఉన్నాయి.
- కోట కు దక్షిణం, తూర్పు వైపుల రెండు ప్రవేశ మార్గాలు ఉన్నాయి.

(9) ఆమ్రి:

- ఇది సింద్ లో సింధు నది ఒడ్డున ఉన్న సింధు నాగరికతా కేంద్రం.
- ఇక్కడ 1929 లో N.G. మజుందార్, 1959-61 ప్రాంతాలలో J.M. Casal ల పరిశోధనలు తవ్వకాలు జరిపారు.
- హరప్పా నాగరికత పూర్వపు దశ నుంచి పరిణతి చెందిన దశను సూచిస్తున్న తొలి స్థలం ఇదే.


(10) బనావళి:

- ఇది హర్యానా లో ప్రాచీన సరస్వతి నది ప్రాంతం లో ఉంది.
- ఇక్కడ 1974-77 లో R.S. బిష్త్ తవ్వకాలు జరిపారు.
- సింధు నాగరికతా పూర్వ దశ, సింధు నాగరికత దశ, నగరాల అనంతర దశ ఇక్కడ కన్పిస్తున్నాయి.
- వ్యవస్థీకృతమైన డ్రైనేజీ కనిపించడం లేదు.
- సాధారణ gridiron విధానాన్ని పాటించలేదు.
- బంగారు పూత గల టెర్రకోట గాజులున్నాయి
- రక్షణ గోడ బయటివైపు లోతైన వెడల్పైన పెద్ద కందకం ఉంది.
- నాగలి ఆకారాలు, చక్రం నమూనా టెర్రకోట బొమ్మలు దొరికాయి.

ఇండియా
అవుట్‌లైన్

పల్లవి

INDIA
OUT LINE



1. దేశాలపూర్ ✓
2. బాలాకోట్ ✓
3. కోట్ డిజి ✓
4. సుక్కూర్
5. నిందోవారి
6. కుల్లి
7. సుట్కాజెండర్ ✓
8. ఝుకార్
9. నౌషారో ✓
10. హరప్పా ✓

① దేశాల్‌పూర్: కచ్ లో ఉంది

- గుజరాత్ లోని భుజ్ జిల్లా లో భాదర్ నది సమీపం లో ఉంది.
- మొదట ఇది పి.పి. పాండ్యా, ఎమ్.ఎ. ఢాకే లచే త్రవ్వబడింది.
- తర్వాత సౌందరరాజన్ త్రవ్వకాలు జరిపారు.
- సింధునాగరికతా కాలం లో ఇది ఒక కోట నిర్మాణం గల నగరం.
- ఇళ్లు కోట గోడ కు ఎదురుగా కట్టబడ్డాయి.
- కోట మధ్యలో భారీ గోడలు గల పెద్ద భవన నిర్మాణం బయల్పడింది.
- ఇది పెద్ద ప్రజా నిర్మాణం అయి ఉంటుంది.
- ఇక్కడ హారప్పానాగరికత తరువాత దశ లో కూడా జనావాసాలు కొనసాగాయి.

② బాలాకోట్:

- ఈ సింధు నాగరికతా కేంద్రాన్ని 1963-79 లలో జార్జిడేల్స్ (George Dales) త్రవ్వకాలు జరిపి వెలుగు చూపాడు.
- ఇది ఖుర్కేర alluvial మైదానం లో లాసబేల లోయ లో ఉంది.
- ఇక్కడ హారప్పానాగరికత తొలి దశ కన్పడుతుంది.
- ఇది పూసల కేంద్రంగా కన్పిస్తుంది.
- శంఖు వస్తువుల (shell) తయారీ కేంద్రాలుండేవి.
- సింధు నాగరికత పూర్వ, సింధు నాగరికతా దశలు అవశేషాలు ఉన్నాయి.
- డైసన్ Dyson ఇది వలస ప్రదేశమని స్థానిక హారప్పా నాగరికేతర ప్రజల్ని పరిపక్వ హారప్పా నాగరికత వారు నియంత్రణ చేసి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.

③ **కోటడిజి :**

— ఇది 1955-57 లలో F.A. ఖాన్ జరిపిన త్రవ్వకాల్లో బయల్పడింది.

— ఇది సింధ్ లో సింధునది ఎడమ గట్టున ఉంది.

— ఇక్కడ హారప్పానాగరికత పూర్వదశ, మిశ్రదశ లవి రెండు పొరలున్నాయి.

— ఇక్కడ ఇళ్ల రాతి పునాదులు కలిగి ఉన్నాయి.

④ **సుర్కోటడ :**

5. నిర్మాణం

6. [illegible] :

(7) <u>సుట్కాజెండర్</u> : పశ్చిమ సరిహద్దు గా....

- 1931 లో ఆరెల్ స్టెయిన్ జరిపిన తవ్వకాల వల్ల ఇది వెలుగుచూసింది
- ఇరాన్ సరిహద్దు ప్రాంతం లో దష్త్ నది ఒడ్డున ఉంది.
- ఇది సింధూనాగరికతా కాలం లో ముఖ్యమైన నది ఒడ్డు వర్తక స్థావరం గా పశ్చిమ ఆసియా తో ముఖ్య సంబంధబాంధవ్యాలు నెరపే ప్రాంతం గా వెలుగొందింది, అని భావిస్తున్నారు.
- డేల్స్ జరిపిన కృషి వల్ల ఇక్కడి నగరం 'దుర్గం' citadel 'దిగువ నగరం' lower city అనే రెండు విభాగాల్ని చూపుతుంది.


(8) <u>ఝుకార్</u> :

⑨ నౌషహ్రో :

- 1993 లో నౌషహ్రో లో J.F. జర్రిగె Jarrige జరిపిన తవ్వకాల ద్వారా తెలుస్తుంది.
- తొలి దశ నుంచి పరిపక్వ దశకు హరప్పా నాగరికత ఏ విధంగా పరిణామం చెందిందో ఆ క్రమం స్పష్టంగా ఇక్కడ కన్పిస్తుంది.
- ఇది బోలాన్ నది సమీపంలో ఉంది.
- పాపిట లో సింధూరం ధరించిన టెర్రకోట స్త్రీ బొమ్మ ఇక్కడ దొరికింది.

⑩ హరప్పా :

- సింధూనాగరికత మొట్టమొదటిసారి గా వెలుగులోకి వచ్చింది హరప్పా లోనే.
- 1921 లో దయారాం సాహ్ని తవ్వకాలు జరిపారు.
- రావి నదికి ఎడమ గట్టున పాకిస్తాన్ లోని మాంట్‌గొమెరి జిల్లా లో ఉంది.
- రెండు వరుసల్లో ఆరు ధాన్యాగారాలు, పనివాళ్ళ నివాసాలు, Cement cemetery R-37, మానవ anatomy ని చూపే రెండు ఇసుకరాతి శిల్పాలు మొ॥ దొరికాయి.
- శవపేటికలలో పూడ్చిన సమాధులు (coffin burial) కు ఆధారాలు కన్పించే స్థలం ఇదొక్కటే.
- ఋగ్వేదం లోని హరియుపియ గా పిగ్గట్ భావిస్తున్నారు.



1. Rojdi రోజ్డి
2. అల్లాహదినొ
3. లాహంజొదారొ
4. మొహంజొదారొ —
5. రోపార్ —
6. రాఖిగర్హి —
7. ఆలంగీర్‌పూర్ —

① రోజ్డి

- గుజరాత్ లోని రోజ్డి సింధూనాగరికత కి ప్రాంతీయ కేంద్రం.
- 1982 లో మొదటిసారి ఇక్కడ లభ్యమైన విత్తనాల రోజ్డి నివాసుల జీవన విధానం పంజాబు, సింధు/సింధ్ ప్రాంతాల వారసత్వ సంస్కృతి కన్నా చాలా భిన్నమైనదని తెలుస్తుంది.

African • ఆఫ్రికన్ millets ప్రాథమిక భారతీయ వ్యవసాయంలో మెల్లగా సమ్మిళితం పొందాయని రోజ్డి ఆధారాలు తెల్పుతాయి.

- రోజ్డి లో అంతిమ ఆవాసాలు క్రీ.పూ. 2000 – 1700 మధ్యనాటివి.

② అల్లాహ్ దినో:

*) ఇది పాకిస్తాన్ లోని కరాచి కి తూర్పున 40 కి.మీ. దూరంలో ఉంది.

— పరిపక్వ హరప్పా నాగరికత కు చెందిన వెండి, బంగారు, విలువైన రాళ్ళ వస్తువులెన్నో ఇక్కడ లభించాయి. అయితే ఇది ఉత్పత్తి కేంద్రం కాదని పంపిణీ కేంద్రం మాత్రమేనని చరిత్రకారుల అభిప్రాయం.

— మొత్తం సిం.నా.ప్రాం. లో దొరికిన ఐదు పెద్ద నిధి నిక్షేపాల్లో అల్లాహదినో నిక్షేపం ఒకటి.

— ఇక్కడ నివాసాలు మట్టి ఇటుకలు లేదా మట్టి ప్లాస్టరింగ్ గల రాతి కట్టడాలు గా కూడా ఉన్నాయి.

③ లోహాంజోదారో:

(4) మొహంజొదారో :

- మృతుల దిబ్బ అని ఈ పదానికి అర్థం.
- 1922 లో R.D. బెనర్జీ తవ్వకాలు జరిపారు.
- సింధునది ఒడ్డున పాక్ లోని సింధ్ లో లర్కానా జిల్లాలో ఉంది.
- పెద్ద స్నానఘట్టం, సమావేశ హాలు, పెద్ద ధాన్యాగారం, నేసిన నూలు (woven cotton), Bronze నర్తకిగత్తె శిల్పం, పశుపతి మహాదేవ ముద్ర, గడ్డం మనిషి స్టియటైట్ శిల్పం, కంచు buffalo వంటివి దొరికాయి.
- బహుశా ఈ నగరం వరదల వల్ల పతనమై ఉండొచ్చు.

(5) రోపార్ :


- పంజాబ్ లోని బారా ప్రాంతానికి తూర్పున 25 km దూరంలో ఉంది. సట్లెజ్ నది సంగమప్రాంతంలో
- ఇక్కడ హరప్పా, PGW, NBP, కుషాణ, గుప్త ఇతర మధ్యయుగ నాగరికతల అవశేషాలు వరుసగా బయల్పడ్డాయి.
- స్వాతంత్ర్యం తర్వాత దేశంలో త్రవ్వబడిన తొలి హరప్పా ప్రాంతం ఇదే. Y.D. శర్మ తవ్వకాలు జరిపారు.
- మనిషి సమాధి కింద కుక్క ని పాతిపెట్టే ఆచారం ఇక్కడ కనిపిస్తుండడం విశేషం, మరే ఇతర సింధూ నాగరికతల ప్రాంతం లోనూ ఇలాంటి ఆచారం కనిపించదు.

(6) రాఖీగఢ్ :

- హర్యానా లోని హిస్సార్ జిల్లా లో ఉంది.
- 1997 నుంచి ASI జరిపిన తవ్వకాలు మంచి ఫలితాలనిచ్చాయి.
- ఇక్కడ తొలి హరప్పా, పరిపక్వ హరప్పా నాగరికతావశేషాలు వెలుగు చూశాయి.
- ప్రాచీన దృషద్వతి నది మైదానాల్లో జరిపిన తవ్వకాల వల్ల మొహంజదారో తర్వాత అతిపెద్ద హరప్పా నగరంగా ప్రాంతం ఇక్కడ బయల్పడింది. ✓
- తొలి హరప్పా రోజుల విలక్షణ లక్షణమైన తాయి ప్రవేశం వద్ద మృత్తికా నిర్మాణాలు ఇక్కడ వెలుగు చూశాయి. ✓
- గోధుమ, బార్లీ, వరి అవశేషాలు దొరికాయి.
- మృతుల్ని ఉత్తర-దక్షిణ దిశల్లో ఇక్కడ పాతిపెట్టారు.
- ఇది హరప్పా నాగరికత కి 'ప్రాంతీయ రాజధాని' గా భావిస్తున్నారు.

(7) ఆలంగీర్‌పూర్ :

- సింధు నాగరికత కి ఇది తూర్పు సరిహద్దు
-



1. కుంతసి
2. మండ
3. కునాల్
4. ముసాఖేల్
5. జుదైర్జొ దారా

1) కుంతాసి :


- పశ్చిమ సౌరాష్ట్ర లో రాజ్‌కోట్ జిల్లా లో ఫుల్కి నది కుడి గట్టున కుంతాసి ఉంది.
- ఈ ప్రదేశం లో పరిపక్వ హరప్పా ఓడరేవు ఆవాసం బయల్పడింది.
- ఈ ఆవాసం లో కోటగోడగల ప్రాంతం, దాని వెలుపల నివాస స్థలాలు అనే రెండు భాగాలు కన్పిస్తున్నాయి.
- నిజానికి ఇది చిన్న గ్రామానికి మించి ఏమీ కాదనిపిస్తుంది.
- ఇక్కడి ప్రజలు తక్కువ సంఖ్యలో ఉండి వ్యవసాయేతర వృత్తుల్లో ఉండి ఉంటారు.
- పూసల తయారీ, స్టియటైట్ - ఫైయన్స్ - కార్నీలియన్ - లాపిస్ లజూలి పూసలు, శంఖపు గాజులు వంటివి దొరికాయి.
- పెద్ద సంఖ్యలో furnaces (ఫర్నేసులు), నిల్వ ఉంచే స్థలాలు (గిడ్డంగులు) బయల్పడ్డాయి.

2) మండ :

- ఇది చీనాబ్ నదికి కుడి గట్టున జమ్మూకు వాయువ్యంగా ఉంది.
- పీర్ పంజాల్ రేంజ్ పర్వతాల పాదాల్లో ఉన్న ఈ ప్రాంతం హరప్పా నాగరికతకు ఉత్తర సరిహద్దు వంటిది.
- ఇక్కడి తవ్వకాల్లో హరప్పా "పూర్వ" దశ నుంచి కుషాణుల కాలం దాకా పొరలున్నాయి.
- పరిపక్వ హరప్పా ప్రజలు హరప్పా పూర్వదశ ప్రజలతో కలిసి జీవించడాన్ని ఇక్కడ గమనించవచ్చు.
- ఒక రాగి ద్విముఖ Spiral-headed పిన్ను (పశ్చిమ ఆసియాతో దగ్గరి సంబంధాన్ని సూచించేది) బయటపడటం ఇక్కడి విశేషం.

3) కునాల్:

- హరప్పా లాంటి పట్టణం లా ఉండి, ప్రస్తుతం ఎండిపోయిన సరస్వతి నది ఒడ్డున ఉంది.
- తవ్వకాలు జరిపిన వారి ప్రకారం ఈ స్థలం హరప్పా సంస్కృతి ఏర్పడడానికి దారితీసిన మూలాల పరిణామానికి కీలక ఆధారాలు దొరుకుతున్నాయి.
- కీలక నిర్మాణాలు గుంటనివాసాల్లాంటి (semi-subterranean huts) సాధారణ చతురస్ర, దీర్ఘచతురస్ర ఇళ్ళ ప్రణాళిక మట్టి ఇటుకల లాగ కట్టబడినవి కల్పిస్తున్నాయి.
- అభివృద్ధి చెందిన డ్రైనేజ్ వ్యవస్థ ఈ స్థలానికి ప్రత్యేక లక్షణంగా ఉంది.
- బంగారు, వెండి ఆభరణాలు ఒక వెండి షీట్ లా చుట్టబడి లోతైన హరప్పా పాత్రికా గల కుండ లో దాచిన నిధిగా దొరకడం విశేషం.



1. అహిచ్ఛత్ర
2. ఐహోలు
3. అజంతా
4. అమరావతి
5. అయోర్ధ్యస
6. అరికమేడు
7. అత్రాంజిఖేర
8. అటోక్
9. అవంతి (ఉజ్జయిని)
10. అయోధ్య

1) అహిచ్ఛత్ర

అహిచ్ఛత్ర, అధిచ్ఛత్ర, ఛత్రావతి పేర్లు గల ఈ నగరం ఆధునిక ఉత్తర ప్రదేశ్ లోని రాంనగర్ సమీపాన ఉంది. ఇది ప్రాచీన పాంచాల రాజ్యం లోని ముఖ్య నగరం. ఇక్కడ రాష్ట్రకూటుల నిర్మాణాలు బయల్పడ్డాయి. నగరం చుట్టూ బలమైన ప్రాకారం, దాని కందకం లో నీరు ఉంది. మధ్యలో పెద్ద ఆలయం ఉంది. అహిచ్ఛత్ర లో పైంటెడ్-గ్రే చిత్రించిన వస్తువులు కూడా లభించాయి. అహిచ్ఛత్ర లోని నాణేలు ఉపాంగా, శకుల నాణేలను పోలి ఉన్నాయి.

2) ఐహోలు :

ఐహోలు లేదా అయ్యవోలు ఆధునిక కర్ణాటక రాష్ట్రంలో కృష్ణానది దక్షిణాన ఉంది. ఇది పశ్చిమ చాళుక్యుల తొలి రాజధాని. ఈ ఐహోలు ప్రశస్తి మాత్రం రెండవ పులకేశి విజయాలను తెలుపుతుంది. ఇక్కడి లాడ్ఖాన్ ఆలయం లో వాలు సమాంతర పైకప్పు, దుర్గాలయం లో అంతరాళ అల్కో హుచ్చిమల్లిగుడి లో నగర శైలి శిఖరం ఉన్నాయి. అందుకే ఐహోలు ను 'భారతీయ ఆలయ వాస్తు కు పుట్టినిల్లు' గా చెప్తారు.

3) అజంతా :

అజంతా మహారాష్ట్ర లో ఔరంగాబాదుకు ఉత్తరాన్నం లో 100 కి.మీ. దూరంలో ఉంది. ఇక్కడ క్రీ.పూ. 1 వ శతాబ్దం నుండి క్రీ.శ. 7 వ శతాబ్దం కాలానికి చెందిన బౌద్ధ గుహాలయాలు గల గుహాలున్నాయి. వీటిలో రెండు చైత్యాలు కాగా తక్కినవి విహారాలు. ఇందలి కుడ్యచిత్రాల్ని శిలను, దూర ప్రాచ్య దేశాల్లో అనుకరించడం వల్ల వీటికి 'ఆసియా చిత్రకళా పుట్టిల్లు' అని పేరొచ్చింది. నాటి రంగులు నేటికీ చెక్కుచెదరక నిల్చి ఉండటం విశేషం. స్త్రీ, పురుషుల శైలీక సౌందర్య [illegible], పక్షుల-వృక్షాల నిర్మాలల్నిటిని చక్కగా ఇక్కడ చిత్రించారు.

4) అమరావతి :

ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా లో దిగువ కృష్ణాలోయలో ఉంది. ఇది శాతవాహనులు, ఇక్ష్వాకుల కాలంలో ప్రసిద్ధి పొందిన నగరం. ఇక్కడ క్రీ.పూ. 200 లలో నిర్మించిన స్తూపం క్రీ.శ. 2 వ శతాబ్దంలో పునర్నిర్మించబడింది చాలా ప్రసిద్ధం. శాతవాహనుల కాలంలో వర్తకం వల్ల ధాన్యకటక అమరావతి వర్తక నగరం గా మారిపోయింది. అమరావతి శిల్పశైలి లో "భౌతిక ఆనందాల" ప్రాముఖ్యత లభిస్తుంది. అమరావతి స్తూపం మీద బుద్ధుడు ఇక్కడ మానవ రూపం లో ఉన్న చాలా వరకు చిహ్నాల ద్వారానే చిత్రించబడ్డాడు.

"transient pleasures" ✓ తరువాత వజ్రయాన బౌద్ధమతం వారిక్కడ కాలచక్ర నిర్వహించారు.

5) అయోర్నస్ :

ఇది సింధునది, స్వాత్ నదుల మధ్య ఒక కొండ శిఖరం పై నిర్మించబడిన నగరం. కొండ మీద కోటలు నియంతలో స్వయం పోషక నగరంగా ఉంది. అలెగ్జాండర్ ఆక్రమణలు చేసి కొండలు నాగలందా లోని ప్రజల దాడులను నిరోధించేందుకు ఉత్తరదిశగా వెళ్లి అయోర్నస్ కోటను ముట్టడించాడు. ఇది అలెగ్జాండర్ సైనిక వ్యూహ ప్రతిభకు తార్కాణంగా పడుతుంది. పాణిని ప్రస్తావించిన వరకు వరకు ఇదే.

6) అరికమేడు :

ఇది ఆధునిక పాండిచ్చేరి సమీపాన ఉంది. అరికమేడుని టాలెమి తన 'జియోగ్రఫీ' నందు ప్రస్తావించాడు. ఇక్కడ రోమను లాంప్లు, గాజు సామగ్రి, ఒక శిల్పం బయల్పడ్డాయి. చైనీస్ సెలడాన్ పాత్రలూ దొరికాయి. మొత్తం మీద అరికమేడు ఒక్క విదేశీ వర్తక స్థావరమని తెలుస్తుంది. ఇక్కడ కే దిగుమతియైన వస్తువులే కాక స్థానికంగా కుమ్మరి చక్రం మీద తయారైన స్థానిక పాత్రలూ భారీ సంఖ్యలో లభించాయి.

7) అత్రంజిఖేర :

ఇది ప్రస్తుత ఎటా సమీపంలో ఉంది. ఆధునిక నాగసముద్రము సమీపం లో ఉంది. ఇక్కడ మలివేద నాగరికతా అవశేషాలు బయల్పడ్డాయి. వీటిలో ముఖ్యంగా [illegible] ఎలాంటి [illegible] ఇక్కడ లేవు. ఈ ప్రజలు మట్టి ఇటుకల ఇళ్లలో గాని చెలక కొమ్మలపై కట్టిన wattle and daub ఇళ్లలో గాని నివసించారు. ఇక్కడ దొరికిన పాత్రలు, బియ్యం మొదలైనవి ఈ ప్రజలు వ్యవసాయం చేస్తూ స్థిర జీవితాన్ని గడిపేవారని తెల్పుతుంది.

8) అటోక్ :

అటోక్ లేదా సింధునది ఒడ్డున ఉంది. ఇది ప్రాచీన కాలంలో అంభి పాలించిన తక్షశిల రాజ్యంలో ఒక ముఖ్యనగరం. అలెగ్జాండర్ మొదట సింధు ను అటోక్ వద్దనే దాటుదామనుకున్నాడు. కాని తర్వాత ఉదభాండ మరియు ఓహింద్ వద్ద దాటాడు. ఇది గొప్ప సైనిక ప్రాముఖ్యం ను కల్పిస్తుంది. అంభి అలెగ్జాండర్ కు సామంతుడవడం ఆ తర్వాత జీలం ఒడ్డు చేరేవరకూ అలెగ్జాండర్ ను అనుసరించడం జరిగాయి.

9) అవంతి :

ప్రాచీన అవంతి రాజ్యం మధ్యమాళ్వ, నిమార్ వాటి పరిసర ప్రాంతాల్లో ఉండేది. అవంతి కి ఉజ్జయిని (అవంతి), మాహిష్మతి అని రెండు రాజధానులుండేవి. షోడశ మహాజనపదాల కాలం లో అవంతి శక్తివంతంగానూ రాజకీయంగానూ చాలా ప్రాధాన్యత వహించి ఉండేది. అవంతి లో ఇనుప ఆయుధాలు, లోహ - చర్మాలు బాగా

ప్రసిద్ధి. అవంతి ని మగధ సామ్రాజ్యం లో కలిపిన ఘనత శిశునాగ వంశస్థుడిదే. అశోకుడు అవంతి కి గవర్నరు గా చేశాడు. నాసిక్ శాసనం వల్ల అవంతి ని గౌతమీపుత్రశాతకర్ణి పశ్చిమ క్షాత్రపులైన శకరాజుల నుంచి వశపరచుకున్నట్లు తెలుస్తుంది.


(10) అయోధ్య:

అయోధ్య రామాయణ కాలం నుంచి ప్రసిద్ధి చెందిన నగరం. ఇది షోడశ మహాజనపదాల్లోని కోసల రాజ్య రాజధాని. రెండవ చంద్రగుప్తుని కి పాటలీపుత్ర, ఉజ్జయిని లతో పాటుగా ఈ అయోధ్యా నగరం కూడా రాజధాని గా వెలుగొందినట్లు తెలుస్తుంది. 8 వ శతాబ్దానికి చెందిన ఉదయమాన శాసనం ద్వారా అయోధ్య కు తామ్రలిప్తి కి మధ్య వర్తక మార్గం గురించి తెలుస్తుంది. ప్రస్తుతం అయోధ్య బాబ్రీ మసీదు - రామ మందిరం వివాదం వల్ల బాగా ప్రసిద్ధమయ్యింది.

ఇండియా
అవుట్‌లైన్

పల్లవి

INDIA
OUT LINE



1. బాదామి (వాతాపి)
2. బైరాత్ (పరియాత్ర)
3. బమియన
4. బెడ్సా
5. బార్హూత్
6. బ్రోచ్
7. బోధగయ
8. బ్రహ్మగిరి
9.

పశ్చిమ చాళుక్యుల రాజధాని

(1) బాదామి : (వాతాపి లేదా వాతాపిపుర)

బాదామి ఆధునిక కర్ణాటక రాష్ట్రం లోని బీజాపూర్ జిల్లా లో ఉంది. దీన్ని మొదటి పులకేశి స్థాపించాడు. బాదామి చాళుక్యులందరిలో ఘనుడు రెండవ పులకేశి, ఇతని ఆస్థానంలో విద్వాంసులు గౌరవం పొందారు. క్రీ.శ. 642 లో పల్లవ మొదటి నరసింహవర్మ ఇతన్ని వధించి బాదామి ని ఆక్రమించి వాతాపికొండ గా బిరుదు ధరించాడు. అయితే పల్లవులు దీన్ని మొదటి విక్రమాదిత్యునికి కోల్పోయారు. బాదామి లోని గుహా ఆలయాల్లో విష్ణు నరసింహ, వరాహ అవతారాలు చక్కగా చిత్రించారు.

(2) బైరాట్ : (పరియాత్ర)

బైరాట్ రాజస్థాన్ లోని జైపూర్ సమీపంలో ఉంది. ఇక్కడ విలక్షణమైన మౌర్యుల కాలపు వృత్తాకార ఆలయం ఉంది. అశోకుని చిన్న శిలాశాసనం ఇక్కడ వేయబడింది. మౌర్యుల కాలపు పాలిష్డ్ బ్లాక్ వేర్ (PBW) మృణ్మయ పాత్రలు లభించాయి. హ్యూయాన్‌త్సాంగ్ బైరాట్ లో 60 రోజుల్లో కోత కు వచ్చే వరి పండడం గురించి ప్రస్తావించాడు.

③ బామియాన :

బామియాన్ ఆఫ్ఘనిస్థాను లోని హిందూకుష్ పర్వతపాదాల్లో ఉంది. ఇక్కడ క్రీ.శ. లోని శతాబ్దాల్లో తొలచబడ్డ అతిపెద్ద రాతి బుద్ధవిగ్రహం ఉండేది, ఇటీవల తాలిబన్లు దీన్ని పేల్చివేశారు. భారత్ నుంచి పశ్చిమాసి గల వర్తక భూమార్గంలో బామియాన్ ముఖ్య విరామ కేంద్రంగా ఉండేది. క్రీ.శ. 7 వ శతాబ్దంలో ఇస్లాం తన ప్రాబల్యాన్ని నెలకొల్పే వరకూ బామియాన్ బౌద్ధమత కేంద్రంగానే విరాజిల్లింది. హ్యూయాన్‌త్సాంగ్ కాలం లోని బామియాన్ రాజు హర్షుని మాదిరిగానే పంచవర్షీయ ఉత్సవం జరిపేవాడని తెలుస్తుంది.

④ బెడ్సా :

బెడ్సా ఉత్తర మహారాష్ట్రలో ఉంది. ఇక్కడి బౌద్ధ నిర్మాణాల వల్ల ఇది ప్రసిద్ధి చెందింది. బెడ్సాలోని చైత్యగృహం లో స్తూపం, ప్రదక్షిణాపథం ఉన్నాయి. ఇక్కడి విహారంలో మధ్య హాలు దానికి పక్కగా చాలా చిన్న చిన్న గదుల్లాంటివి మళ్ళీ రాతిలో తొలచబడ్డాయి, ఇవి సన్యాసుల నివాసానికి తోడ్పడేవి. బెడ్సా లోని చైత్యాలో క్రీ.శ. 3 వ శతాబ్దానికి చెందిన శిల్పచిత్రాలు ఉన్నాయి. వాటి తర్వాతి కాలంలో తెల్లని వెల్ల వేయడం లో ఇవి మరుగున పడ్డాయి.

(5) బాంధోగఢ్ :

బాంధోగఢ్ అలహాబాదు, జబల్‌పూర్ ల మధ్య మార్గం లో మధ్యప్రదేశ్ లో ఉంది. కుషాణుల కాలపు 2 గుహ ఒక బౌద్ధ స్థావరం కనుగొన్నారు. దానిపై శాసన కథలు చెక్కబడ్డాయి. అక్కడ శాసనాలు బౌద్ధ / బుద్ధ సందర్భం గూర్చి చెప్తాయి. (స్త్రీ) వేటగాళ్ళు రంగవల్లులు శిల్పాల్లో ఉన్నారు. మరియు పద్య ని ఏనుగు పెద్ద పెట్టెలలో పెంచుతున్నట్లు సాక్ష్యాలు కూడా దీనిపై చెప్తారు.

(6) భరుకచ్ఛ, భృగుకచ్ఛ, బరిగజ, బ్రోచ్ :

భరుకచ్ఛ నర్మదా నది ముఖద్వారం లో ఖాంభట్ ([illegible]) గల్ఫ్ లో ఉంది. క్రీ.శ. 1 వ శతాబ్దానికి చెందిన "పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ" గ్రంథకర్త దీన్ని పెద్ద రేవుగా ప్రస్తావించాడు. బ్రోచ్ నుండి ఏనుగుదంతం, విలువైన రాళ్లు, మస్లిన్ వస్త్రం, సుగంధ ద్రవ్యాలు మొదలైనవి ఎగుమతయ్యేవి. బ్రోచ్ రాజు కు గ్రీసు నుంచి బహుమతులందేవి. బ్రోచ్ లోని గుర్జరుల శాసనం ద్వారా మొదట్లో బ్రోచ్ రాజు దద్ద II, వల్లభి రాజు ధ్రువసేన II, బాదామి రెండవ పులకేశిపై దండెత్తినట్లు తెలుస్తుంది.

⑦ బోధగయ :

బౌద్ధుల పవిత్రక్షేత్రమైన గయ బీహారు లో [illegible] ప్రదేశంలో ఉంది. సిద్ధార్థుడు ఇక్కడ బోధి వృక్షం క్రిందనే జ్ఞానోదయం పొంది తథాగతుడయ్యాడు. అశోకుడు కళింగ యుద్ధం తర్వాత ఈ సంబోధి (బోధగయ) ని దర్శించి తర్వాత బౌద్ధసంఘంలో ఆసక్తి పొందాడు. సముద్రగుప్తుడు సింహళ యాత్రికుల సౌకర్యార్థం గయలో విహార నిర్మాణానికి సింహళ మేఘవర్మ కు అనుమతి ఇచ్చాడు. గౌడ శశాంకుడు గయలో బోధివృక్షాన్ని నరికించాడు. ఇక్కడ ఈ వజ్రవేదిక రాతి శిల్పాలు చెక్కబడి ఉంటుంది.

⑧ బ్రహ్మగిరి :

బ్రహ్మగిరి [illegible] కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లాలో ఉంది. సాధారణంగా మెరుగు పెట్టిన రాతి పనిముట్లు ఇనుపయుగం, లోహ తామ్రయుగ దశల్లో చేరి కల్పించడం సహజం. కాని బ్రహ్మగిరిలో మాత్రం మెరుగు గల కొత్తరాతియుగపు పాతరాతియుగ వంటి పనిముట్లు ఇప్పటిలా ఇనుపయుగం, లోహ తామ్రయుగ దశల క్రింది పొరల్లో సూక్ష్మ రాతి పరికరాల పొరలకు పైన ఉండడం విశేషం. బ్రహ్మగిరి లో మౌర్యుల కాలం నాటి 'ఇసిల' నగర శిథిలాలే గాక తర్వాతి తామ్రయుగ దశల్లోని అవశేషాలు కూడా బయటపడ్డాయి. ఇక్కడ అశోకుని చిన్న రాతి ఫలక ప్రకటన ఉంది..

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

(౭) [illegible] :

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]


[illegible]

(౮) [illegible] :

ఇండియా
అవుట్‌లైన్

పల్లవి

INDIA
OUT LINE



1. దైమాబాద్
2. దేవగఢ్ (Deogarh)
3. ధౌలి / తోసలి
4. ద్వారక
5. ఎలిఫెంటా (Map కింద చదువు)
6. ఎల్లోరా
7. ఎరాన్ (ఇరికిన)
8. గంజాం
9. గిర్నార్
10. హస్తినాపుర
11. ఇంద్రప్రస్థ

1. హైదరాబాద్
2. దేవగఢ్ (Deogarh)
3. ధారి / ఖోసలి
4. ద్వారక
5. ఎలిఫెంటా (Map కింద చదువు)
6. ఎల్లోరా
7. ఎరాన్ (ఐరికిన)
8. గంజాం
9. గిర్నార్
10. హస్తినాపుర
11. ఇంద్రప్రస్థ

ఎలిఫెంటా : ఇక్కడి శిల్పాల్లో త్రిమూర్తుల ముఖాలతో చెక్కిన ~~[illegible]~~ విగ్రహం రాష్ట్రకూటుల మహాత్మ్యతరం సందుకున్న కళ వాదర్శనమేగాక ప్రపంచ ప్రఖ్యాతి పొందింది. సృష్టి, స్థితి, లయ కారకుడిగా మహేశ్వరున్ని చిత్రించడం చాలా ప్రశంసనీయం.

ఎలిఫెంటా : 1) ముంబయి సమీపం లోని అరేబియా సముద్ర దీవి.

2) బౌద్ధులు, రాష్ట్రకూటులు ఆదరించిన గుహాలయాలకిది ప్రసిద్ధి

3) 1996 లో ఇది ప్రపంచ వారసత్వ స్థలం గా గుర్తించబడింది.

4) ఇక్కడ శివుడు నటరాజ, యోగేశ్వర, గంగాధర, అర్ధనారీశ్వర మొ॥ వివిధ రూపాల్లో కన్పిస్తాడు.

5) 'ఘారపురి' నే పోర్చుగీసు వారు ఎలిఫెంటా అని పిలిచారు.

6) సృష్టి, స్థితి, లయ కారకుడి గా మహేశ్వరుడ్ని మూడు తలల్లో చూపే ఇక్కడి శిల్పం ప్రపంచ ప్రసిద్ధి పొందింది.

① దైమాబాద్ : (Daimabad)

పశ్చిమ మహారాష్ట్ర లోని అహ్మదనగర్ జిల్లా లో ఉంది. భారతదేశ చాల్కోలిథిక్ ప్రాంతాల్లో ఇది గోదావరి-ప్రవర ప్రవాహానికి చెందింది. వింధ్య పర్వతాలకు దగ్గరలో ఉండడం వల్ల ఈ సంస్కృతి కేంద్రాలకు ఉండొచ్చు. వీరు రాతి, రాగి పరికరాలను ఎక్కువగా వినియోగించారు. దైమాబాద్ చాల్కోలిథిక్ ప్రజలు మినుములు, పెసలు, పప్పుల వంటివి పండించారు. పూరిళ్లల్లో నివసించారు. వీరికి ఆవులు, గొర్రెలు, మేకలు, పందులు, గేదెలు మొదలైన జంతువుల ఎముకలు లభించాయి. అయితే వీరికి గుర్రం తెలుసా లేదా తెలియడం లేదు.

② దేవగఢ్ : (Deogarh)

దేవగఢ్ ఉత్తరప్రదేశ్ లోని ఝాన్సీ జిల్లా లో ఉంది. ఇక్కడ గుప్తుల కాలానికి చెందిన జైన ఆలయాలు ఉన్నాయి. ఒక ఆలయం లో శయనం అనంతశయన విష్ణుమూర్తి ఉన్న మహాభారతాంశాలు ఆధారమైన చాలా శిల్పాలున్న దీర్ఘచతురస్రాకారం పేర్కొంది. ఆనాటి ప్రసిద్ధ 'శిఖర' కి ఉదాహరణ మనకు ఇక్కడ గుప్తుల కాలపు దశావతార దేవాలయం లో కన్పిస్తుంది. ఈ ఆలయం క్రీ.శ. 6 వ శతాబ్దానికి చెందింది గా చెప్పినప్పటికీ ఇందులో అనంతశయన శిల్పం మాత్రం క్రీ.శ. 7 లేదా 8 వ శతాబ్దాల కి చెందింది గా పరిశోధకులు భావిస్తున్నారు. అనంతశయన

③ ధౌళి జౌగడ తోసలి :

ధౌళి ఒరిస్సా లోని పూరీ జిల్లా లో మహానది ముఖద్వారం లో ఉంది. ఇక్కడ అశోకుని పెద్ద రాతి శిలా శాసనం ఉంది. ఇందులో జౌగడ శాసనం మాదిరిగానే క్రొత్తగా గెల్చిన కళింగ లో ఉత్తమ పాలన పై నియమాలు పేర్కొనబడ్డాయి. ఈ శాసనం పైన చెక్కిన ఏనుగు కళాత్మకంగా గొప్పది ఎంతో సృజనాత్మకంగా ఉంది.

Imp

అంతేకాక శిల్పకళాఖండాలలో, గాంధార కళ లకు మొత్తం మౌర్య జంతు శిల్పాల్లో సంతోషానిచ్చేది ఇదే.

④ ద్వారక :

గుజరాత్ లోని కత్తియవాడ్ ద్వీపకల్పం లోని పశ్చిమ తీరం లో ఉంది. క్రీ.శ. 1వ శతాబ్దానికి చెందిన వర్తక భౌగోళిక గ్రంథం 'పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ' లో బరుకచ్ఛ, బరక (ద్వారక) గల్ఫ్ ను దాటి ఉంటుంది అని ద్వారక ప్రస్తావించబడింది. విదేశీయులు ప్రధానంగా గ్రీకులు ఈ రేవు ను దర్శించారు. మహాభారతం లో కూడా ద్వారక ప్రస్తావన ఉంది. ఆది శంకరాచార్యులు తమ మఠాల్లో ఒకటి ద్వారక లో స్థాపించారు.

ఇటీవల ద్వారక వద్ద సముద్ర గర్భంలో మునిగిన ప్రాచీన నగర అవశేషాలు వెలుగు చూశాయి.

⑤ ఎలిఫెంటా : Map కింద చూడు

ఎలిఫెంటా బొంబాయి సమీపంలోని ఒక ద్వీపం. ఇక్కడ బ్రాహ్మణ దేవతల విగ్రహాలున్నాయి. మహేశమూర్తి శివుని విగ్రహం మొత్తం భారతీయ శిల్పాల్లోని ఒక గొప్ప శిల్పం. ఇక్కడి అర్ధనారీశ్వర, శివ-పార్వతి శిల్పాలు గొప్పవి. అయితే మూడు ముఖాల తల/శిరస్సు శిల్పం, త్రిమూర్తులని సూచిస్తూ ఉండే ఈ కళాఖండం అతిప్రసిద్ధమైంది.

⑥ ఎల్లోరా :

ఎల్లోరా మహారాష్ట్ర లోని ఔరంగాబాదు సమీపంలో అజంతాకు దక్షిణంగా ఉంది. ఇక్కడ క్రీ.శ. 4 నుండి 13 శతాబ్దాల మధ్య కాలానికి చెందిన బౌద్ధ, జైన, బ్రాహ్మణ గుహాలున్నాయి. ఇక్కడి బ్రాహ్మణ దేవతా శిల్పాలన్నీ నృత్యం చేస్తూ, యుద్ధం చేస్తూ ఉండే భంగిమలలో ఉంటాయి. నిజానికి ఎల్లోరాలో ఏది శిల్పాలుగా చెక్కించబడలేదు. రాష్ట్రకూట రాజు మొదటి కృష్ణుని కృషి ఫలితమైన ఏకశిల లో తొలిచిన కైలాసనాథ దేవాలయం అద్భుతమైంది.

⑦ ఎరాన్ : (Airikina)

ఎరాన్ మధ్యప్రదేశ్ లోని Saugor సాగర్ జిల్లాలో ఉంది. ఇక్కడ గుప్తుల, హూణుల గుర్తు వివరించే పలు శాసనాలున్నాయి. ఎరాన్ లోని అనేక ఆలయాలున్నాయి, అయితే అవన్నీ చదునైన సమతల పైకప్పు (flat topped) కలిగినవే. క్రీ.శ. 5, 6 శతాబ్దాలలో ఎరాన్ హూణుల సామ్రాజ్యం లో భాగంగా ఉండేది. ఎరాన్ లో భానుగుప్తుడు హూణ రాజు తోరమానుని తో యుద్ధం చేసినట్లు తెలుస్తుంది. ఈ తర్వాత హూణుల సామ్రాజ్యం ఎరాన్ నుండి పశ్చిమానికి విస్తరించింది.

⑧ గంజాం :

1) ఒరిస్సా లోని దక్షిణ(గ) జిల్లా గంజాం.
2) ప్రాచీన కొంగద రాజ్యానికి స్థానం ఇక్కడే ఉంది. వర్ధనుని కాలంలో దీన్ని 'కొంగద' గా పిల్చేవారు. హ్యూయాన్‌త్సాంగ్ దీన్ని 'కొంగయోడ' గా పేర్కొన్నాడు. క్రీ.శ. 619 వరకు గౌడ శశాంకుడు గంజాం పై నియంత్రణ చెలాయించాడు. 3) క్రీ.శ. 643 లో హర్షుడు గంజాం ను జయించాడు. గంజాంలో హర్షుడు మహాయాన సమావేశాన్ని జరిపి జయసేన లేదా బౌద్ధపండితునికి 8 భారీ విరాళాలు ఇచ్చాడు.

⑨ గిర్నార్ లేదా గిరినగర :

1) గిర్నార్ కథియవాడ్ ద్వీపకల్పం లో ఉంది.
2) ఇక్కడ అశోకుని శాసనాల స్థానం కూడా ఉంది. మౌర్య చంద్రగుప్తుని కాలంలో ప్రాంతీయ గవర్నరు పుష్యగుప్త గిర్నార్ లో 'సుదర్శన 3) తటాకాన్ని' తవ్వించాడు. తర్వాత అశోక చక్రవర్తి పేరుపై స్థానిక యవన రాజు తుషాస్ప దీనికి నీటిపారుదల కాలువలు కూడా ఏర్పాటు చేశాడు. ఈ తటాకాన్ని తర్వాత శక రుద్రదమనుడు, గుప్తరాజైన స్కంధగుప్తుడు కూడా మరమ్మత్తులు చేయించారు.
4) గిర్నార్ జైన సంప్రదాయం, జైన సాంస్కృతిక వృద్ధి చెందడానికి తోడ్పడింది:

(10) హస్తినాపుర :

హస్తినాపుర పశ్చిమ ఉత్తరప్రదేశ్ లో ఉంది. ఇది కురు వంశీయుల రాజధాని. దీని తవ్వకాల్లో అతి ప్రాచీన పొరను క్రీ.పూ. 1000 - 700 మధ్యకాలానికి గా లేదా మలివేద - కాలానికి గా నిర్ణయించారు. ఈ నగరం వరదలకు దాదాపు పూర్తిగా శిథిలమైంది. ఇక్కడ బూడిద రంగు వేసిన మట్టి పాత్రలు (PGW) దొరికాయి. ఇక్కడి అవశేషాలు నగర ఆరంభానికి చాలా చాలా ప్రాథమిక దశ (faint beginnings) లో మాత్రమే చూపుతున్నాయి. మహాభారతం లో వర్ణించబడ్డ హస్తినాపుర నగర వైభవం ఇక్కడ లేదు, ఎందుకంటే ఇది క్రీ.శ. 4 వ శతాబ్దాలకు గాని పూర్తిగా పునరావాసం చేయబడలేదు.


(11) ఇంద్రప్రస్థ :

నేటి పాత ఢిల్లీ నగర ప్రాంతమే ప్రాచీన ఇంద్రప్రస్థ నగరం. ఇది మహాభారతం లోని పాండవులకు రాజధాని గా ప్రసిద్ధి పొందింది. ఇంద్రప్రస్థ అంటే ఇంద్రుని నివాసస్థానమని అర్థం. మలివేద కాలానికి చెందిన PGW, రెండవ నగరీకరణకు గుర్తుగా వెండి పంచ్ మార్క్ నాణేలు ఇక్కడ దొరికాయి. ఇటీవలి తవ్వకాల్లో ఇచట కుషాణ, గుప్త కాలాల అవశేషాలు బయల్పడ్డాయి!

ఇండియా
అవుట్‌లైన్

పల్లవి

INDIA
OUT LINE



1. జౌగడ
2. జూనాగఢ్ (గిర్నార్)
3. కల్యాణ్
4. కామరూప
5. కన్యాకుబ్జ (కనౌజ్)
6. కపిలవస్తు
7. కాశి
8. కౌశాంబి
9. కేకయ
10. ఖజురహో (ఖజురవాహక)

① జౌగడ :

జౌగడ బరంపూర్ లోని గంజాం జిల్లా లో ఉంది. ఇక్కడ అశోకుని శిలాశాసనం బయట ఉంది. ఇది 'సమాప' అనే పట్టణం లోని ఉన్నత ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్దేశించబడిన శాసనం. అశోకుడు కళింగ యుద్ధం పూర్తయిన అనంతరం మనః పరివర్తన చెంది తన సామ్రాజ్యం లో కలిపివేయబడ్డ కళింగ ప్రాంత ఉన్నత పరిపాలనాధికారులకు ఈ శాసనం లో ఆదేశాలు పంపించాడు.

② జూనాగఢ్ : గిర్నార్

③ కల్యాణి : (కల్యాణి)

కల్యాణి [illegible] ఉంది. బాదామి చాళుక్యుల్ని క్రీ.శ. 753 లో రాష్ట్రకూటులు తొలగించారు. అయితే క్రీ.శ. 973 లో బాదామి చాళుక్యుల వారసుడి గా చెప్పుకొన్న రెండవ తైలపుడు రాష్ట్రకూటుల్ని తొలగించి కొత్త రాజవంశాన్ని స్థాపించాడు. వీరే కల్యాణి చాళుక్యులు గా ప్రసిద్ధులు. కల్యాణి నగరాన్ని మొదటి సోమేశ్వరుడు నిర్మించాడు. కల్యాణి చాళుక్యులు ఆరవ విక్రమాదిత్యుని కాలం లో ఉచ్ఛస్థితి ని పొందారు. (1076 - 1127) ఆరవ విక్రమాదిత్యుడు చాళుక్య-విక్రమ శకాన్ని ఆరంభించాడు. ఇతని ఆస్థానం లో 'విక్రమాంకదేవచరిత్ర' రాసిన బిల్హణుడు, 'మితాక్షర' రాసిన విజ్ఞానేశ్వరుడు ఆదరణ పొందారు.

(4) కామరూప :

అస్సాం లోని బ్రహ్మపుత్ర లోయ లో ఉన్న కామరూప సామ్రాజ్యాన్ని దాదాపు క్రీ.శ. 350 - 650 వరకు సుమారు మూడు శతాబ్దాల పాటు ఒకే రాజవంశం పాలించింది. ఈ రాజ్య స్థాపకుడు పుష్యవర్మన్. వీరి రాజధాని గౌహతి కి సమీపాన గల ప్రాగ్జ్యోతిష్పురము. కామరూప 13 వ పాలకుడైన భాస్కరవర్మన్ హర్షుని తో స్నేహం గా ఉన్నాడు. గౌడ శశాంకుని మరణానంతరం భాస్కరవర్మన్ బెంగాల్ లో కొంత భాగం ఆక్రమించాడు.

(5) కనౌజ్ :

ఆధునిక కనౌజ్ యే నాటి కన్యాకుబ్జ. దీన్ని గంగానది పై మౌఖరీలు స్థాపించారు. వారి కాలం లో ఇది ఉత్తర భారతదేశ సాంస్కృతిక కేంద్రం గా విలసిల్లింది. కనౌజ్ పాలకుడైన గ్రహవర్మ కు హర్షుని సోదరి రాజ్యశ్రీ ని ఇచ్చి వివాహం చేశారు. కనౌజ్ కు మాళ్వా గుప్తులకు గల వైరం లో గ్రహవర్మ మరణించాడు. క్రీ.శ. 8 వ శతాబ్ది ఆరంభం లో కనౌజ్ ప్రాంతం లో యశోవర్మన్ ఒక సామ్రాజ్యాన్ని ఏర్పరిచి దాన్ని కాశ్మీర లలితాదిత్యుడు ఓడించేశాడు. తర్వాతి కాలం లో ఈ కనౌజ్ ను పొందేందుకై పాల, ప్రతీహార, రాష్ట్రకూటుల మధ్య నిరంతర యుద్ధాలు జరిగాయి. ఇదే త్రైపాక్షిక ఘర్షణ గా పేరుపొందింది.

హర్షుడు దీన్ని తన రాజధాని గా చేసుకున్నాడు

⑥ కపిలవస్తు:

నేపాల్ తెరాయి నందు ఉన్న ప్రాచీన శాక్య రాజ్యానికి కపిలవస్తు రాజధాని. ఇది ఒక గణరాజ్యం. దీని నేత 'రాజన్' ఎన్నిక కాబడేవాడు. సిద్ధార్థుడు కపిలవస్తు సమీపం లోని లుంబినీ వనం లో జన్మించాడు. బుద్ధుడైన తర్వాత కపిలవస్తు కు తిరిగి వచ్చి తన తండ్రి, కొడుకు, భార్య, బంధువైన దేవదత్తు లను బౌద్ధులు గా మార్చాడు. హ్యుయాన్ త్సాంగ్ కాలం లో కపిలవస్తు పాడుబడిపోయి దొంగలకు అడవి జంతువులకు ఆలవాలమై ఉన్నదట.

క్రీ.పూ. 6 వ శతాబ్దం

⑦ కాశీ:

ఉత్తర ప్రదేశ్ లోని నేటి వారణాసి ప్రాంతం లో ప్రాచీన షోడశ మహాజనపదాల్లో ఒకటైన కాశీ రాజ్యం ఉండేది. దీని రాజధాని కాశీ. కాశీకి కోసల కి గల తీవ్ర వైరం లో చివరికి కంస రాజు కాశీ ని కోసల లో కలిపేశాడు. బింబిసారుడు మహాకోసలు కూతురు కోసలదేవి ని పెళ్లి చేసుకున్నప్పుడు కాశీ ఆదాయం ఆమెకు స్త్రీధనం గా ఇచ్చారు. ఆమె సంతానం లేక మరణిస్తే బింబిసారుని కొడుకు అజాతశత్రువు "కాశీ" ని కోరాడు. ఇందుకు ప్రసేనజిత్తు తిరస్కరించగా వారిద్దరికి యుద్ధం జరగడం చివరికి అజాతశత్రువు ప్రసేనజిత్తు ని ఓడించడం జరిగాయి. అజాతశత్రువు కాలం లో కాశీ మగధ లో కలిపివేయబడింది.

గంగానది

కొన్ని నేడు పేరొందుతున్న చారిత్రక పవిత్ర క్షేత్రం.

(8) కౌశాంబి : (Kosam)

ఉత్తర ప్రదేశ్ లోని అలహాబాదు సమీపంలో గల ఆధునిక కోశాం గ్రామంగా కౌశాంబి ని గుర్తిస్తున్నారు. హస్తినాపురం వరదల్లో మునిగినపుడు కురు వంశీయులు అందరు కౌశాంబి కి వలస వచ్చారు. క్రీ.పూ. 6వ శతాబ్దం లో వత్స / వంశ మహాజనపదానికి రాజధాని గా కౌశాంబి ఉండేది. వర్తక సరుకుల ప్రవేశానికి ఇది మంచి కేంద్రం గా ఉండేది. దక్షిణం, పశ్చిమం నుంచి వచ్చిన వర్తకులు ఇక్కడ సమావేశమయ్యేవారు. అశోకుని రాతి స్తంభ శాసనం ఒకటి ఇక్కడ వేయించబడింది.

(9) కేకయ :

శతపథ బ్రాహ్మణాన్ని అనుసరించి కేకయ రాజ్యం సింధు నదికి వితస్త (జీలం నది) నది కి మధ్య ఉండేది. కేకయుల రాజు అశ్వపతి గొప్ప పండితుడు తాను అనేకమంది బ్రాహ్మణులకు విద్యాబోధ చేసేవాడు. ఈ కేకయులు మహా భారత యుద్ధం లో కౌరవుల పక్షాన యుద్ధం లో పాల్గొన్నట్లు గా తెలుస్తుంది.

(10) ఖజురహో:


మధ్యప్రదేశ్ లోని ఛతర్‌పూర్ - జిల్లా లో మధ్యప్రాంతం లో ఖజురహో ఉంది. ఇక్కడి ఆలయాలు క్రీ.శ. 10, 11 శతాబ్దాలకు చెందిన బుందేల్‌ఖండ్ చందేలులు నిర్మించినవి. ఇవి శిల్పకళాఖండాలుగా విమర్శింపబడ్డాయి. ఇక్కడి ఆలయాలు మరీ భారీవి కాని మరీ ఎత్తైనవి కావు. శిఖరాల ఎత్తు మాదిరి ఉంటే ఒక ఎత్తైన శిఖరం దాని చుట్టూ పలు చిన్న చిన్న శిఖరాలుండటం తో వాస్తుశైలి ఇక్కడి ఆలయాల్లో ఉంది. దీనికి "కందరీయ-మహాదేవ" ఆలయం మంచి ఉదాహరణ. ఇక్కడి ప్రేమికుల శిల్పాలు సున్నితంగా సొగసుగా ఉంటాయి.

(Kandariya-Mahadeo temple)

ఇండియా
అవుట్‌లైన్

పల్లవి

INDIA
OUT LINE



1. కోణార్క
2. కురుక్షేత్ర
3. కుశినగర
4. లలితపటన్
5. లౌరియా నందనగఢ్
6. మహాబలిపురం
7. మాహిష్మతి, మాంధాత, మహేశ్వర
8. మాల్ఖేడ్, మాన్యఖేట
9. మస్కి
10. మీరట్

① **కోణార్క్ :**

ఒరిస్సా లోని భువనేశ్వర్ కు 50 కి.మీ దూరంలో ఆగ్నేయం గా ఉంది. ఇక్కడ క్రీ.శ. 13 వ శతాబ్దానికి చెందిన కళింగ గాంగుల వంశస్థుడు మొదటి నరసింహ కట్టించిన సూర్యదేవాలయం మిక్కిలి ప్రసిద్ధి చెందింది. దీనిలోని నల్లని శిల్పాల కారణంగా దీన్ని "బ్లాక్ పగోడా" అంటున్నారు. మొత్తం ఆలయం సూర్యదేవుని రథం గా మలిచారు. ఇక్కడి బలమైన గుర్రాలు, భారీ ఏనుగుల శిల్పాలు మొత్తం ఒరిస్సా శిల్పాల్లోకే తలమానికం.

② **కురుక్షేత్ర :**

గంగ-యమున నదుల ఉత్తర మైదానాల్లో పాలించిన "కురు" వంశీయుల కి కురుక్షేత్రే ముఖ్యనగరం. మహాభారత యుద్ధం ఇక్కడే జరిగిందంటారు. ఈ యుద్ధంలో పాండవులు గెలిచినప్పటికీ వారు కూడా ఓడిన కౌరవుల్లాగే బాగా నష్టపోయారు. కనౌజ్ కి చెందిన యశోవర్మన్ ప్రపంచాన్ని జయించాలనే కాంక్ష తో దిగ్విజయ యాత్ర ప్రారంభించి కురుక్షేత్ర దర్శించాడు. పోరు చివరికి అయోధ్య చేరి అక్కడ తనను చక్రవర్తి గా ప్రకటించుకున్నాడు.

(3) కుశినగర:

నేటి ఉత్తరప్రదేశ్ లోని గోరఖ్‌పూర్ జిల్లా లోని 'కశియా' గా దీన్ని గుర్తిస్తున్నారు. ఇది క్రీ.పూ. 6 వ శతాబ్దం లో గణ రాజ్యమైన మల్ల మల్ల రాజ్య రాజధానుల్లో ఇది ఒకటి. గౌతమ బుద్ధుడు ఇక్కడే మరణించాడు. మరణానికి ముందు కుశినగర బౌద్ధ భిక్షువులతో బుద్ధుడు ప్రతీ వస్తువు లోనూ క్షీణత అంతర్గతం గానే ఉంటుంది, మీరు మీ మోక్షం కోసం గంభీరం గా కృషి చేయండి అని చెప్పాడట.

(4) లలితపటన్ :

నేటి నేపాల్ రాజధాని ఖాట్మండు నే లలితపటన్ గా గుర్తిస్తున్నారు. నేపాల్ లో స్వయంగా అశోకుడే బౌద్ధమతాన్ని ప్రవేశపెట్టాడు. అశోకుడు బంటి నుండి నేపాల్ లోనికి వెళ్ళి పటన్ లేదా లలితపటన్ నగరాన్ని నిర్మించి అందులో పలు స్థూపాలు కట్టించాడు. ఖాట్మండు లో ఉన్న స్వయంభునాథ్ స్థూప అందులో ఒకటి. క్రీ.శ. 8, 9 శతాబ్దాలలో బెంగాల్ నుండి వచ్చిన భిక్షువుల ప్రచారంతో తాంత్రిక బౌద్ధమతం నేపాల్ లో కూడా ప్రవేశించింది.

(5) లౌరియా నందన్‌గర్హ్ :

నేపాల్ సరిహద్దు లోని చంపారన్ జిల్లా లో ఉన్న ప్రదేశమిది. ఇక్కడ క్రీ.పూ. 243-242 ప్రాంతంలో అశోకుడు వేయించిన ఏడు రాతి స్తంభ శాసనాల్లో ఒకటి ఇక్కడ ఉంది. అలంకృతమైన ఈ రాతి స్తంభం పైన ఒక సింహపు శిల్పం స్తంభం కాపిటల్ గా చెక్కబడి ఉంది. ఈ సింహం స్తంభం పై చాలా గంభీరం గా కూర్చొని ఉంటుంది.

(6) మహాబలిపురం : (మామల్లపురం)

చెన్నై కి దక్షిణం గా పాలార్ నది ముఖద్వారం లో పల్లవ రాజు నరసింహవర్మ మహామల్ల చే నిర్మించబడిన రేవు నగరమిది. పల్లవుల కాలం లో ఇది గొప్ప ఓడరేవు గా వెలుగొందింది. ఇక్కడి ఏకశిలారథాలు, తీర దేవాలయం పల్లవుల ఆలయ వాస్తుకళ కు గొప్పదనాన్ని చాటుతాయి. ఈ మహాబలిపురం లోని "గంగావతరణ" లేదా "అర్జునుని తపస్సు" శిల్పచిత్రం ప్రపంచ శిల్పాల్లోనే చాలా అద్భుతమైనదని శిల్పకళా విమర్శకులు కొనియాడారు.

(7) మాహిష్మతి : (మాంధాత, మహేశ్వర)

నేటి మధ్యప్రదేశ్ లోని నర్మదా నది ఒడ్డున గల మహేశ్వర్ నే మాహిష్మతి గా గుర్తించారు. క్రీ.పూ. 6 వ శతాబ్దంలో అవంతి రాజ్యానికి గల రెండు రాజధానుల్లో ఇది ఒకటి. ఉజ్జయిని వద్ద ఇనుము కనుగొనబడడంతో క్రమంగా రాజధాని అక్కడికి మారిపోవడం వలన మాహిష్మతి ఆర్థిక, రాజకీయ ప్రాధాన్యతను కోల్పోయింది. తిరిగి అనంతర గుప్తుల కాలం లోనే మాహిష్మతి ముఖ్యనగరం గా వెలుగొందింది. చౌహానులు తొలి స్థావరం గా శాసనాల్లో కూడ మాహిష్మతి నగరాన్ని పేర్కొన్నారు.

(8) మాన్యఖేట : (మాల్ఖేడ్).

రాష్ట్రకూటుల కు మొదట్లో ఎల్లిచ్‌పూర్, ఎల్లోరా, పైథాన్ రాజధానులు గా ఉండి తర్వాత అమోఘవర్షుని కాలం లో ఈ "మాన్యఖేట" రాష్ట్రకూటుల రాజధాని అయ్యింది. దీన్ని రాష్ట్రకూట రాజులందరిలో అగ్రగణ్యుడైన మూడవ గోవిందుడు నిర్మించాడు. తర్వాతి కాలంలో వేంగి చాళుక్య రాజైన మూడవ విజయాదిత్యుడు రాష్ట్రకూట రాజు రెండో కృష్ణుణ్ని ఓడించి ఈ మాన్యఖేట నగరాన్ని దహనం చేశాడు.

⑨ మస్కి:

కర్ణాటక రాష్ట్రం లోని రాయచూర్ జిల్లా లో మస్కి ఉంది. ఇక్కడ అశోకుని చిన్న శిలాశాసనం బయట పడింది. అశోకుని శాసనాల్లో చక్రవర్తి పేరు దేవానాం ప్రియ 'ప్రియదర్శి' వంటి బిరుదు రూపాల్లో ఉండగా ఈ శాసనం లో మొదట "అశోక" అనే పేరు ప్రస్తావించబడింది. మస్కి లో చరిత్ర పూర్వదశ కి చెందిన బంగారు గనుల పని లభ్యమయ్యాయి. ఇక్కడ తామ్రశిలాయుగం నుండి జనావాసాలు నిరంతరంగా కొనసాగాయని పురావస్తు తవ్వకాలు నిరూపిస్తున్నాయి. మస్కి లో బయల్పడ్డ అమెథిస్ట్ రాతి చిన్న పూసల తయారీ కేంద్రం అద్భుతమైంది.


⑩ మీరట్:

జమున అంతర్వేది లో ఢిల్లీ కి ఈశాన్యం గా ఉన్న నేటి మీరట్ యే ప్రాచీన మీరఠ్. మీరఠ్ లో అశోకుడు ఒక స్తంభశాసనం వేయించాడు. ఫిరోజ్ షా తుగ్లక్ ఢిల్లీ కి తరలించాడు. 1857 మే 10 న సిపాయిల తిరుగుబాటు ఈ మీరట్ నుండే మొదలయ్యింది.

ఇండియా
అవుట్‌లైన్

పల్లవి

INDIA
OUT LINE



1. మథుర (మధుర)
2. ముజిరిస
3. నాగార్జునకొండ
4. నలంద
5. నాసిక్
6. నవదటోలి
7. హిపాంద, యుద్ధాంధనపుర, పైపాండ
8. పైఠాన, ప్రతిష్ఠానపుర
9. పాటలీపుత్ర
10. పట్టడకల

① <u>మథుర</u> :

<u>మథుర</u> <u>యమునా నది మీద ఉన్న</u> భారతీయుల పవిత్ర క్షేత్రం. శ్రీకృష్ణుని జన్మస్థలమిదే. షోడశ మహాజనపదాల్లో (క్రీ.పూ. 6వ శతాబ్దం లో) ఒకటైన "శూరసేని" రాజ్య రాజధాని మథుర. కుషాణుల కాలంలో కూడా మథుర ఒక ముఖ్యనగరం. మథుర లో బుద్ధుని, బోధిసత్త్వుల విగ్రహాలు బౌద్ధ స్థావరాల గుంపుల్లో ఉపయోగించేందుకు విరివిగా తయారు చేసేవారు. మథుర శిల్పుల పోర్ట్రైట్ శిల్పాలు కూడా చేసేవారని శైలి మథుర మ్యూజియం లో గల తలలేని కనిష్కుని విగ్రహం ద్వారా తెలుస్తుంది. మథుర శిల్పులకు చుక్కలు గల ఎర్రరాతి ని వాడారు. (spotted red stone)

② <u>ముజిరిస్</u> :

'<u>పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ</u>' గ్రంథకర్త, కేరళ తీరం లో ఉన్న <u>రేవుపట్టణ</u>మైన ముజిరిస్ ను ప్రస్తావించాడు. ఇక్కడికి గ్రీకు మద్యం, బంగారం తెచ్చి మన మిరియాలు, సుగంధ ద్రవ్యాలు, విలువైన రాళ్లు తీసుకెళ్లే యవన నౌకల గురించి తమిళ సాహిత్యం పేర్కొంది. గ్రీకుల తర్వాత ముజిరిస్ కు రోమన్లు విరివిగా రావడమే కాక వారిలో కొందరు ముజిరిస్ లోనే స్థిరపడ్డారు. ఫలితంగా ముజిరిస్ లో రోమన్ కాలనీ ఏర్పడడమే కాక ఇక్కడ అగస్టస్ కు ఒక దేవాలయం కూడా ఉండేదని తెలుస్తుంది.

(3) నాగార్జునకొండ:

ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లా లోని మాచెర్ల సమీపంలో ఉంది. దీన్ని పూర్వం 'శ్రీపర్వతం' అనేవారు. ఇక్కడ ఉన్న ద్వీపములో చేసిన త్రవ్వకాల్లో పాతరాతి పరికరాలు కొత్త రాతి యుగాలవని భావిస్తున్నారు. నాగార్జునకొండలో ఇక్ష్వాకుల ప్రజల నివాసం కూడా. ఇక్కడి స్తూపాలు, చైత్య గృహాలు, విహారాలు అవశేషాలు ఆరంభాన్ని సూచిస్తున్నాయి. ప్రసిద్ధమైన బౌద్ధ స్థావరాల అవశేషాలు నాగార్జునకొండ నిలయం.

(4) నలంద:

బీహార్ రాష్ట్రం లో పాట్నాకు 85 కి.మీ. దూరంలో 'నలంద' ఉంది. నలంద విశ్వవిద్యాలయాన్ని కుమార గుప్తుడు ప్రారంభించాడు. దీని పోషణ కు గుప్తులు అన్ని గ్రామాల్ని కేటాయించారు. నాగార్జున, శీలభద్ర, దిఙ్నాగ, ధర్మపాల వంటివారు ఈ విశ్వవిద్యాలయం లోని ప్రముఖ ఆచార్యులు. హర్షుడు కూడా ఈ విశ్వవిద్యాలయాన్ని పోషించాడు. ఇందులో చదువుకొన్న ప్రభాకరమిత్ర క్రీ.శ. 7వ శతాబ్దం లో చైనా సందర్శించాడు. నలంద లో 24 మీ. ఎత్తున్న ఒక రాతి బౌద్ధ స్తూపం బయల్పడింది.

(5) నాసిక్:

మహారాష్ట్ర లో గోదావరి ఎగువ భాగం లో నాసిక్ ఉంది. గౌతమీపుత్ర శాతకర్ణి తల్లి బాలశ్రీ వేయించిన నాసిక్ శాసనం ద్వారా అనేక విషయాలు

తెలుస్తున్నాయి. డా॥ (బ్రె)ప మహాపాత్రాయ్ అతను ఇక్కడించి అతని రెండు నాణాల్ని తన పేరు పునర్ముద్రించినట్లు గా నాసిక్ జిల్లా లోని జోగల్‌తెంబి వద్ద లభించిన రెండు నాణాలు రుజువు చేస్తున్నాయి.
నాసిక్ లోని బౌద్ధ విహారాల గుహాలు అజంతా, కార్లె, కన్హేరి లలాగా విఖ్యాతమైనవి. ఇవి బాగా అలంకారప్రాయాలు. ఇక్కడ బౌద్ధమతం తో పాటు బ్రాహ్మణ మతం కూడా విరాజిల్లిందని భావిస్తున్నారు.

(6) నవదతోలి :

మహారాష్ట్ర లోని నర్మదా నది తీరం లో నవదతోలి ఉంది. ఇది చాల్కోలిథిక్ యుగ స్థలం. వీరు రాయి, రాగి పనిముట్లను ఉపయోగాలుగా వాడిన ప్రజలు. ఇక్కడ అనంతర రాతి యుగానికి (later stone age) చెందిన ఆహారధాన్యాలు, రాతి పనిముట్లు కూడా లభించాయి. నవదతోలి ప్రజలు linseed ను పండించినట్లు ఆధారాలున్నాయి.

(7) ఒహిండ్ : (ఉద్భాండపుర, వైహింద్)

సింధూనది కుడి గట్టున ఉన్న ఆధునిక ఉండ్ (Und) గ్రామమే ఒహిండ్. అలెగ్జాండర్ తక్షశిలరాజు అంభి (గ్రీకులు ఇతన్ని ఓంఫిస్ గా పిల్చారు.) నుంచి రాయబార్ని ఇక్కడే అందుకున్నాడు. వారు అంభి లొంగుబాటు వార్త ను అందించారు. అంభి అలెగ్జాండర్ కు అనేకమైన బహుమానాల్ని పంపించాడు. అటోక్ కు 16 కి.మీ. పైన ఉంటుంది.

(8) పైఠాన్ : (ప్రతిష్ఠాన)

టాలెమి "జియోగ్రఫీ" నందు సిరి పొలిమెయిస్ రాజు రాజధాని గా బైథాన (ప్రైథాన్) ను ప్రస్తావించాడు. ఇతడు రాజు గౌతమీపుత్ర కొడుకైన శ్రీ పులోమావి. గోదావరి నది పై ఉన్న పైఠాన్ ఆశ్రయంగా అనేక, వెండరాబాదు లోనూ దూర ప్రాచ్యం లో బ్రాహ్మణులు లోనూ సంధానించబడింది. పశ్చిమంగా బ్రోచ్ లాటి రేవు పట్టణాలతో కలుపబడింది. పైఠాన్ నుంచి వర్తక సరుకులు ఉజ్జయిని, అయోధ్య వరకూ వెళ్లేవి. రహదారి మార్గాలు చాలా స్పష్టంగా దక్కను ప్రాంతం లో పైఠాన్ గొప్ప వర్తక కేంద్రం గా వెలుగొందింది.

(9) పాటలీపుత్ర :

ఆధునిక పాట్నాయే పాటలీపుత్ర. హర్యాంక వంశస్థుడైన అజాతశత్రు కాలం లో (క్రీ.పూ. 5వ శతాబ్దం) వజ్జిల దండయాత్రల్ని ఎదుర్కొనేందుకు ఇతని మంత్రులు గంగా - సోన నదుల సంగమ స్థానం లో పాటలీగ్రామ ను కోటగోడ లో నిర్మించారు. తర్వాత ఉదయనుడు దాని సమీపం లో నూతన రాజధాని ని నిర్మించాడు. ఇదే కుసుమపుర, పుష్పపుర గా చివరికి పాటలీపుత్ర గా పేరొందింది. మెగస్తనీసు దీన్ని 'పాలిబోత్రా' అన్నాడు. మౌర్యులు, శుంగులు, గుప్తులకూ ఇదే రాజధాని. వర్ధనుల కాలం నాటికి పాటలీపుత్ర వైభవం తగ్గిపోయింది. నేడిది బీహార్ రాజధాని గా వెలుగొందుతుంది.


(10) పట్టదకల్ :

ఐహోలు కు సమీపంలో ఉన్న పట్టణం చాళుక్యుల నగరమైన పట్టదకల్. ఇక్కడ క్రీ.శ. 7, 8 శతాబ్దాలలో నిర్మించిన పది కి పైగా అందమైన దేవాలయాలున్నాయి. ఇక్కడ విరూపాక్షాలయం ఉత్తర భారత దేశ శైలి లో పొట్టిగా, లావుగా ఉండే శిఖరం కలిగి ఉంది. కాని ఇక్కడ విరూపాక్షాలయం మాత్రం పూర్తి దక్షిణ భారత శైలి లో కట్టారు. దీనికి చాలా ఎత్తైన రెండు అంతస్తులు గల చతురస్ర శిఖరం ఉంది. ఈ ఆలయ గోడలు రామాయణ దృశ్యాలు చెక్కబడ్డ శిల్పాలతో అలంకరించబడ్డాయి.

ఇండియా
అవుట్‌లైన్

పల్లవి

INDIA
OUT LINE



1. పిప్రవ (Map క్రింద)
2. ప్రయాగ (అలహాబాదు)
3. పుష్కలావతి
4. రాజగృహ
5. శకాల, శగల, సియాల్ కోట్
6. సాంచి
7. సాంకిస (సాంకస్య) & 10
8. సారనాథ్
9. శ్రావణ బెళగొళ
10. శ్రావస్తి

① పిప్రావ : Map వెనుక చదువు

నేపాల్ తెరాయ్ లోని కపిలవస్తు సమీపం లో ఆధునిక రుమ్మిందై ప్రాచీన లుంబిని కి 15 కి.మీ. దూరం లో పిప్రావ ఉంది. పిప్రావ Vase శాసనం పై బుద్ధుని అవశేషాల గల భరిణ అంకితం చేయబడ్డ పేర్కొనబడింది. ఒకప్పుడు భారతదేశం లో ఈ పిప్రావ అవశేషాలే అతి ప్రాచీనమైనవని తలచేవారు. అయితే సింధూ నాగరికత అవశేషాలు బయల్పడ్డాక భారతీయ జీవన నాగరికత క్రీ.పూ. రెండు వేల కంటే ప్రాచీనమైనదని తెలుసుకోబడింది.

② ప్రయాగ : (అలహాబాదు)

గంగా-యమున ల సంగమ స్థానం వద్ద ఈ ప్రయాగ ఉంది. ప్రాచీన మహాజనపదాల కాలం లో ఇది వత్స్య నగరం. తరువాత మౌర్య, గుప్త సామ్రాజ్యాల్లో భాగంగా ఉంది. అశోకుడు కౌశాంబి వద్ద వేయించిన స్తంభ శాసనాన్ని ప్రయాగ తరలించారు. దీనిపైనే హరిషేణుడు సముద్రగుప్తుని ప్రశస్తి రాయించాడు. హర్షుడు తన ఆరవ పంచవర్ష సమావేశం ప్రయాగ లోనే జరిపి బౌద్ధ భిక్షువులు, బ్రాహ్మణులకు వేటలు తన కోశాగారం లో ఉన్నదంతా దానం చేశాడు.

③ పుష్కలావతి :

స్వాత్-కాబూల్ నదుల సంగమం వద్దగల ఆధునిక 'చార్సద్ద' నే పుష్కలావతి గా గుర్తించారు. ఇది ప్రాచీన గాంధార రాజ్య రాజధాని. అలెగ్జాండర్ ను

ఈ నగరవాసులు 30 రోజులు ఎదిరించినట్లు చివరికి అలెగ్జాండర్ పౌరుని దగ్గ తనకు విధేయునిగా ఉన్న అంభి కి కానుకగా ఇచ్చినట్లు తెలుస్తుంది. తన వెనుక కాపు రక్షణ కోసం ఫిలిప్ సేనాని ని కొంత సైన్యంతో ఈ ప్రాంతాలలో వద్ద అలెగ్జాండర్ నిలిపి ఉంచాడు. తక్షశిల నగరంలో డిమిటర్ (బాక్ట్రియన్ డెమెట్రియస్) తో యవనరాజు ఈ ప్రాంతాన్ని ఏలాడు. అతని నాణాలపై తామరపుష్పం మరియు భారతీయ దేవత ఉన్నాయి.

④ రాజగృహ :

బీహారు లోని పాట్నా జిల్లా లో గల ఆధునిక రాజగిర యే ప్రాచీన రాజగృహ. మగధను పాలించిన బింబిసారుడు గిరివ్రజ కు ఉత్తరంగా నిర్మించిన నగరమే ఈ రాజగృహ. ఇక్కడే బుద్ధుడు బింబిసారుని కలవడం ఈ రాజు బుద్ధుని కి ఒక వెదురు వనాన్ని కానుకగా ఇవ్వడం జరిగాయి. ఈ వెదురు వనమే మొట్టమొదటి బౌద్ధ విహారం. ఇక్కడే తొలి బౌద్ధ శిష్యులైన తెదా బౌద్ధులైన సారిపుత్ర, మొగ్గల్లాన లు బౌద్ధమతం లోనికి మార్చబడ్డారు.

⑤ శకలు : (శగల, సియాల్ కోట్)

పాకిస్థాన్ లోని పంజాబు లో గల ఆధునిక సియాల్ కోట్ నే శకాల గా గుర్తించారు. అలెగ్జాండర్ పోరస్ ను ఓడించాక చినాబ్ దాటి కథైయోయ్ ల స్వస్థానం ను

ఓడించి వారి రాజధాని అయిన ఈ నగరాన్ని ఆక్రమించాడు. పుష్యమిత్రశుంగుని కాలంలో ఈ నగరం ను ఇండో-బాక్ట్రియన్లు జయించారు. మినాండర్ దీన్ని తన రాజధానిగా చేసుకున్నాడు. " మిళిందపన్హా " ఈ నగరం లోని వైభోగ సౌభాగ్య వైభవాన్ని వర్ణించింది. అనంతర కాలంలో హూణ రాజు మిహిరకులుడు కూడా దీన్ని తన రాజధాని గా పాలించాడు.

(6) సాంచి :

సాంచి మధ్యప్రదేశ్ లో ఉంది. ఇప్పుడు చాలా వరకు శిథిలావస్థలో ఉన్న మొట్టమొదటి స్థూపాల్లో ఒకటి సాంచి లో ఉంది. అశోకుని కాలం లో ఇటుకల తో కట్టబడిన ఈ స్థూపాన్ని శుంగుల కాలం సగభాగం తర్వాత దాని పైన దాదాపు రెట్టింపు చేస్తూ పునర్నిర్మాణం రాతి లో చేయడం చేశారు. అశోకుని స్థూపం చుట్టూ రాతి రైలింగులు, రాతి తోరణాలు నలువైపులా అమర్చారు. స్థూపానికి ప్రదక్షిణ, మార్గాలు ఇప్పటికీ ఉన్నాయి. సాంచి లోని అశోకుని స్తంభ శాసనం అశోకుని బౌద్ధ సంఘాల అధిపతి గా చిత్రించింది.

- దాదాపు 1300 సం॥ (క్రీ.పూ. 3 వ శతా – క్రీ.శ. 12 వ శతా) కాలానికి చెందిన బౌద్ధ కళలు, వాస్తు... చెక్కు చెదరక నిలిచి ఉన్న స్థూపాలు సాంచి విలక్షణాలు!

1818 లో జనరల్ టేలర్ సాంచి పురాతత్వ ప్రాముఖ్యత వెలుగులోకి తెచ్చారు!

(7) సాంకిస : (సాంకస్య)

శ్రావస్తి, కపిలవస్తు ప్రాంతాలు పరిసర ప్రాంతాల్ని సాంకిస, సాంకస్య అని పిలిచేవారు. ఫాహియాన్ మగధ, సాంకస్య ప్రాంతాలు విశిష్టమైన సౌభాగ్యవంతంగా ఉన్నట్లు పేర్కొన్నాడు. హ్యుయాన్ త్సాంగ్ కాలం లో ఈ ప్రాంతం లో హీనయాన శాఖ సమ్మతీయ శాఖ కి చెందిన బౌద్ధులు నివసించేవారని తెలుస్తుంది.

సంప్రదాయం ప్రకారం కపిలవస్తు కు చెందిన శాక్యవంశ రాజకుమారుడు అభిరాజ ఇరావతి నది ఎగువ భాగం లో బర్మా లో సాంకిస అనే నగరాన్ని స్థాపించి అక్కడి నుండి రాజు గా పాలించాడని చెప్తారు.

(8) సారనాథ్ :

ఉత్తర ప్రదేశ్ లోని వారణాసి సమీపం లో సారనాథ్ ఉంది. ఇందులో మృగదావనం లోనే బుద్ధుడు తన తొలి బోధ చేశాడు. దీన్ని "ధర్మచక్ర-ప్రవర్తన" అనగా న్యాయచక్రాన్ని క్రమంగా లో పెట్టడం అని చెప్తారు. తొలి ఉపన్యాసం ఇస్తున్న బుద్ధుని సారనాథ్ లోని విగ్రహం చక్కని అద్భుతాల్లో ఒకటిగా నిలిచింది. అశోకుని సారనాథ్ రాతి స్తంభం పై గల సింహాల నాలుగు ని భారత ప్రభుత్వం తన రాజముద్ర గా స్వీకరించింది.

(9) శ్రావణ బెళగొల :

కర్ణాటక రాష్ట్రం లోని మైసూరు సమీపం

లో ఉన్న శ్రావణ బెళగొల ప్రసిద్ధ జైన క్షేత్రం.
మగధ లో తీవ్ర క్షామం సంభవించినపుడు భద్రబాహు అనే జైన గురువు, చంద్రగుప్త మౌర్యుతో శ్రావణ బెళగొల కు అనేకమంది జైనులతో వలస వచ్చారు. ఇక్కడి కొండనెక్కి భద్రబాహు చంద్రగుప్త మౌర్య లను మునీంద్ర యుగ్మం గా పేర్కొన్నారు. చంద్రగుప్తమౌర్య "సల్లేఖన వ్రతం" ద్వారా ఇక్కడ ప్రాణాలు విడిచాడు. ఇక్కడ క్రీ.శ. 783 కి చెందిన ఏకశిలా గోమటేశ్వర విగ్రహం (17 మీటర్ల ఎత్తు) ఉన్నది. గాంగుల మంత్రి చాముండరాయలు నిర్మించాడు చాముండరాయ పురాణం (క్రీ.శ. 980) కూడా చెప్పదగినది.


(10) శ్రావస్తి:

ఉత్తర ప్రదేశ్ లోని గోండా - బహ్రాయిచ్ జిల్లాల సరిహద్దు ప్రాంతం లో గల ఆధునిక సాహెత్ - మాహెత్ ను శ్రావస్తి గా గుర్తిస్తున్నారు. ఇది బుద్ధుని కాలం లో కోసల రాజ్య రాజధాని గా వచ్చు. శ్రావస్తి నగరం చుట్టూ గోడలతో కందకాలతో కూడి ఉంది. మగధ రాజు అజాత శత్రువు మహాకోసల కొడుకైన తన మామ ప్రసేనజిత్తు ను శ్రావస్తి నగరం ముట్టడి లో విజయుడయ్యాడు. శ్రావస్తి వర్షాకాలం లో చేసే వార్షిక "వస్సవాస" కి బుద్ధుని కి దాదాపు పాతికేళ్ళు ఆతిథ్యమిచ్చింది. ప్రఖ్యాత "జేతవన విహార" శ్రావస్తి లోనే ఉంది.
జైనులు తమ మూడవ తీర్థంకరుడు సంభవనాథ జన్మస్థలి గా చెప్పే జైన ఆలయ శిథిలాలు కూడా శ్రావస్తి లో ఉన్నాయి!

ఇండియా
అవుట్‌లైన్

పల్లవి

INDIA
OUT LINE



1. సిద్దపుర
2. సింహళ
3. సోపారా, సూర్పారక
4. తక్షశిల
5. తామ్రలిప్తి
6. థానేశ్వర
7. ఉజ్జయిని
8. వైశాలి (Basarh)
9. వేంగి
10. వెంగుర్ల
11. విదిశ, భిల్సా
12. విక్రమశిల
13. విరాట్
14. వల్లభి

① సిద్ధపుర : (ఇసిలపుర)

సిద్ధపుర కర్ణాటక రాష్ట్రం లో ఉంది. ఇక్కడ తుంగభద్ర కు దక్షిణాన అశోకుని చిన్న రాతి ఫలక శాసనం ఉంది. ఇది అశోక ధర్మ గురించిన వివరాలు అందిస్తుంది.

- చల్లగి రాజు ఇక్కడ సిద్ధివినాయక ఆలయాన్ని నిర్మించి దీనికి సిద్ధపుర అని పేరు పెట్టాడు. జటింగ రామేశ్వరం చి.రా.ఫ.శా. ప్రకారం ఇది అశోకుని సామ్రాజ్య దక్షిణ సరిహద్దు ప్రాంతం కావొచ్చు. ఇక్కడున్న నాలుగు జైన బసదిలు చక్కని శిల్పాలు గలిగి మాయులోని తరహా సన్నిహిత వాస్తు ను చూపుతున్నాయి.

② సింహళం:

ఆధునిక శ్రీలంక ప్రాచీన నామమే సింహళ.

అశోకుడు తన పిల్లల్ని సింహళ లో బౌద్ధమత, శీల ధర్మ ప్రచారానికి పంపినట్లు తెలుస్తుంది. క్రీ.శ. 1వ శతాబ్దం లో పాళీ భాష లో దీపవంశ, మహావంశ అనే బౌద్ధ గ్రంథాలు ఇక్కడ రచించబడ్డాయి. అనూరాధపురం బౌద్ధ శిల్పాలతో నిండివుంది. కొండ వద్ద మహా విహార ఆలయం, బోధివృక్ష అందు ఉన్నాయి. గుప్తుల కాలం లో మేఘవర్మ అనే సింహళ రాజు సింహళ యాత్రికుల సౌకర్యార్థం బోధగయ లో ఒక విహారాన్ని నిర్మించు కొనేందుకు గుప్తరాజు నుంచి అనుమతి పొందాడు.

③ సోపార : (సుప్పర, సూర్పారక)

Map చదువు

మహారాష్ట్ర లోని థానా జిల్లా లో ఉంది ఉన్న సోపార అనే చిన్న ఓడరేవే ప్రాచీన సుప్పర లేదా సూర్పారక. ఇక్కడ అశోకుని పెద్ద రాతి ఫలక శాసనం ఒకటి ఉంది. బాంబరాయి

సమీరాలలో ఈ సూర్పారకను సృష్టించినట్లుగా పరశురామ
ను చెప్తారు. అయితే మహాభారతం లోని ఒక శ్లోకం ద్వారా
దీన్ని రాతిమయుండే జమదగ్ని కలుపుకరణ చేసినట్లు తెలుస్తుంది.
పరశురాము ని ఒక సూర్పారక యే గాక మొత్తం
కేరళమంతా ఆర్యీకరణ (Aryanisation) ని ప్రాప్తం
చేసినవాని గా భావిస్తున్నారు. ⊗ మహారాష్ట్ర లోని

(4) తక్షశిల :

పాకిస్థాన్ లో ఉన్న ఆధునిక టాక్సిల (Taxila)
పై ప్రాచీన తక్షశిల. ఇక్కడ వివిధ మానవ సంస్కృతుల అద్భుత
సమ్మేళనం లభిస్తుంది. బౌద్ధ కాలంలో ఇదొక గొప్ప విద్యా కేంద్రం.
క్రీ.పూ. 326 లో అలెగ్జాండర్ ఈ మహానగరం లో ప్రవేశించాడు.
చాణక్యుడు తక్షశిల వాసియే. అశోకుడు తక్షశిల గవర్నరుగా
చేశాడు. ఇక్కడ ధర్మరాజికస్థూప అనేక భవనాలపై ఉంది.
హూణులు తక్షశిలానగరాన్ని ధ్వంసం చేశారు. కాని
విదేశీయుల దండయాత్రల వల్ల ఈ నగరం పతనమైంది.
హ్యూయన్‌త్సాంగ్ సందర్శన కాలం లో ఇది కాశ్మీర
రాజ్యం పై ఆధారపడి ఉండేది.

(5) తామ్రలిప్తి :

పశ్చిమ బెంగాల్ లోని గంగానదీ
ముఖద్వారం వద్ద తామ్రలిప్తి ఉంది. ఇది ప్రాచీన
కాలం లో అతిగొప్ప ఓడరేవు. సంప్రదాయ రచయితలు
దీన్ని తమాలిటిస్ (Tamalitis) గా పేర్కొన్నారు.

చైనా, ఇండోనేషియా, సింహళ నుంచి తూర్పు భాగాల దేశం లో వర్తకం చేసేవారు తామ్రలిప్తి ని (port of call) గా వాడేవారు. తామ్రలిప్తి నుండి వర్తక సరుకులు మగధ, కోసల, కామరూప చేరేవి. ఫాహియాన్, హ్యుయాన్‌త్సాంగ్, ఇత్సింగ్ లు తామ్రలిప్తి ని దర్శించినవారే. రఘువంశ, దశకుమారచరిత్రల్లో తామ్రలిప్తి ని పేర్కొన్నారు.

(6) స్థానేశ్వర్ : థానేసార్

పవిత్ర కురుక్షేత్ర భూమి లో సరస్వతీ నదీ ఒడ్డున స్థానేశ్వర రాజ్యం ఉండేది. ఇది నేడు హర్యానా రాష్ట్రంలో ఉంది. స్థానేశ్వర రాజ్య స్థాపన వివరాలు పూర్తిగా తెలియడం లేదు. బాణుని ప్రకారం పుష్యభూతి స్థాపించాడు. హర్షుడు కనౌజ్ ను కూడా చేపట్టుకోవడం తో ఈ స్థానేశ్వర్ ను వదలి కనౌజ్ నే రాజధాని గా చేసుకున్నాడు.

(7) ఉజ్జయిని :

అవంతీ రాజ్య రాజధానుల్లో ఉజ్జయిని ఒకటి. చంద్రగుప్త II విక్రమాదిత్యుని కాలం లో ఉజ్జయిని గుప్తుల సాంస్కృతిక కేంద్రంగా ఉండేది. కాళిదాసు వంటి మేధావులు ఉజ్జయిని వాసులే. ఉజ్జయిని మహాకాళేశ్వరాలయం కి ప్రసిద్ధి.

⑧ వైశాలి : X

ఉత్తర బీహారు లో ఉన్న ఆధునిక బసర్హ (Basarh) యే ప్రాచీన వైశాలి. ఇందలి కుందల గ్రామం లోనే వర్ధమాన మహావీరుడు జన్మించాడు. మహావీరుని తల్లి త్రిశల వైశాలి రాజు లిచ్ఛవి చేటకుని సోదరి. బసర లోని త్రవ్వకాల్లో పెద్దసంఖ్యలో చంద్రగుప్త విక్రమాదిత్యుని కాలం నాటి ముద్రలు (seals) బయల్పడ్డాయి. ఇవి స్థానిక అధికారులకు చెందినవి. వీటిలో రాణి (ధృవాదేవి) ధృవస్వామిని (ఈమె చంద్రగుప్త విక్రమాదిత్య భార్య) ముద్ర ముఖ్యమైంది. వైశాలి గవర్నరు మహారాజ గోవింద గుప్త కుమార గుప్త సోదరుడని ధృవాదేవి కొడుకని భావిస్తున్నారు.

⑨ వేంగి:

కృష్ణా - గోదావరి నదుల ముఖద్వారాల మధ్య భూభాగాన్ని వేంగి అన్నారు. దీని రాజధాని కూడా 'వేంగి'యే. మొదట ఇది పల్లవుల భూమి. రెండవ పులకేశి మొదటి పల్లవ మహేంద్రవర్మని ఓడించి వేంగి నాక్రమించి తన సోదరుడు విష్ణువర్ధనుని గవర్నరుగా నియమించాడు. ఇతనితో వేంగి స్వాతంత్ర్యమైంది. తూర్పు చాళుక్యులు వేంగి దాదాపు 500 ఏళ్ళు పాలించారు. వీరికి చోళులతో వివాహ సంబంధాలుండేవి. చివరికి ప్రధాన చోళ వంశం అంతమవడంతో అక్కడి ప్రజల ఆహ్వానం పై వేంగి పాలకుడు ఆరవ విక్రమాదిత్యుడు మొదటి 'కుళోత్తుంగ చోళ' బిరుదు తో చోళ సింహాసనాన్ని అధిష్టించాడు. తూర్పు చాళుక్యులు తెలుగు సాహిత్య వికాసానికి ఎంతో కృషి చేశారు.

(10) వెంగర్ల :

మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలోని చిన్న రేవు వెంగర్ల. ప్రాచీన కాలంలో గ్రీకులు, రోమన్లు తరచుగా ఈ రేవును సందర్శించేవారు. మధ్యయుగంలో అక్బరు కాలంనాటికల్లా మరాఠాలు నుంచి అనేక నిరసన అందుకోవడంలో ఈ రేవు చెందిన ... పశ్చిమ వైపు దారిలో ఈ వెంగర్ల రేవుని దర్శించారు.

(11) విదిశ : (వైదిశ, భిల్సా)

మధ్యప్రదేశ్ లోని ఆధునిక బేసనగర్ సమీప ప్రాంతమే ప్రాచీన విదిశ. క్రీ.పూ. 2 వ శతాబ్దం మధ్య కాలంలో హెలియోడోరస్ గ్రీకు రాయబారి వాసుదేవుని గౌరవార్థం ఈ విదిశలో గరుడస్తంభాన్ని నాటించాడు. విదర్భకు చెందిన మాళవికలో అగ్నిమిత్రుని గల ప్రేమాయణం లో ఈ విదిశ ప్రస్తావన ఉంది. క్రీ.శ. 600 ప్రాంతంలో అనంతర గుప్తరాజు దేవగుప్త నుండి విదిశ రాజధానిగా గల యశోధర్మ మాళ్వా ను పాలించిన రాజు బుద్ధిరాజు కలుంచిన్నట్లు తెలుస్తుంది.

(12) విక్రమశిల :

బీహారు లోని భాగల్పూర్ జిల్లాలో విక్రమశిల ప్రాంతాన్ని గుర్తించారు. పాలవంశీయుడైన

ధర్మపాలుడు క్రీ.శ. 8వ శతాబ్దంలో ఇక్కడ ప్రసిద్ధ విక్రమశిల విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. ఇది వ్యాకరణం, తర్కం, ఆచారవిధులు, ఆధ్యాత్మికత లలో ప్రత్యేకత సాధించింది. దాదాపు 400 ఏళ్లు విద్యాకేంద్రంగా విరాజిల్లింది. వజ్రయాన బౌద్ధమతానికి కూడా విక్రమశిల ప్రసిద్ధి చెందింది. అతిస గా పేరొందిన దీపాంకర శ్రీజ్ఞాన విక్రమశిల లో మిక్కిలి గొప్ప పండితుడు, ఆచార్యుడు. అతిస క్రీ.శ. 11వ శతాబ్ది మధ్యకాలంలో టిబెటన్ బౌద్ధమత పునరుజ్జీవనం లో ముఖ్యపాత్ర పోషించాడు.

(13) విరాట్ :

- ఆధునిక రాజస్థాన్ లోని జైపూర్ ప్రాంతమే ప్రాచీన విరాటనగరం.
- ఇది క్రీ.పూ. 6వ శ. నాటి మహాజనపదాల్లో ఒకటైన మత్స్య రాజ్య రాజధాని.
- మహాభారతంలో కీచక ఘట్టం ఈ విరాటనగరం లోనిదే!

(14) వల్లభి : (వలవి Valavi)

గుజరాత్ రాష్ట్రం లోని ప్రాంతం వల్లభి. గుప్త సామ్రాజ్య శిథిలాల పై తలెత్తిన మైత్రకుల రాజధాని ఈ వల్లభి. రెండవ జైన సమావేశం వల్లభి లోనే జరిగింది. పండితులైన విద్యార్థులు తమ విద్యను ముగించేందుకు వచ్చే రెండు గొప్ప విద్యాకేంద్రాల్లో వల్లభి ఒకటి. తర్వాతి కాలంలో వల్లభి గుజరాత్ సోలంకీ రాజ్యంలో భాగమైంది.

15) విజయనగర్

1) కర్నాటక లో తుంగభద్రానది కి దక్షిణాన ఉంది
2) సంగమ సోదరులు హరిహర, బుక్క రాయలు స్వతంత్ర విజయనగర వంశాన్ని స్థాపించారు.
3) మొదటి హరిహరుడు విజయనగరాన్ని తన రాజధాని గా క్రీ.శ. 1336 లో చేశాడు.
4) కృష్ణదేవరాయల కాలం లో విజయనగర వైభవం పరాకాష్టనందింది.
5) 1565 తళ్ళికోట యుద్ధానంతరం బహమనీ రాజ్యాల సేనలు విజయనగరాన్ని ధ్వంసం చేశాయి.

1) ఉచ్

1) పాకిస్థాన్ లోని సింధ్ ప్రావిన్సు లో సింధునది ఎడమగట్టుపై ఉంది.
2) మంగోలులనెదుర్కొనేందుకు బాల్బన్ ఇక్కడ కోట కట్టించాడు.
3) మంగోలులు బాల్బన్ కాలం లో అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలో ఉచ్ కోట కబళించడానికి విఫలయత్నం చేశారు.
4) కాని క్రీ.శ. 1397 లో తైమూర్ లాంగ్ విజయవంతంగా ఉచ్ ని కబళించి ఢిల్లీ చేరుకున్నాడు.
5) మొగలుల కాలంలో కూడా ఉచ్ వ్యాపారపరంగా ముఖ్యమైన సరిహద్దు శిబిరం గా ఉన్నది!

2) ఉదయగిరి & ఖండగిరి గుహలు

1) భువనేశ్వర్ కి పశ్చిమంగా 7 కి.మీ. దూరం లో ఉన్నాయి
2) ఖండగిరి (15 గుహలు) ఎడమవైపు, ఉదయగిరి (18 గుహలు) కుడివైపు ఉంటాయి.
3) క్రీ.పూ. 1వ శతాబ్దిలో కళింగ ఖారవేలుడు చేత బహుళ అంతస్థుల జైన సాధువుల నివాసాలు ఇక్కడ తొలిపించబడ్డాయి.
4) ఖారవేలుని విజయాల్ని చెప్పే హాథిగుంఫా శాసనం, రాణిగుంఫ ఉదయగిరి లో ఉన్నాయి.
5) క్రీ.శ. 7 నుంచి 12 శతాబ్దాల మధ్య కాలానికి చెందిన ఒరిస్సా లో అతిపెద్ద బౌద్ధ కాంప్లెక్స్ శిథిలాలు ఉదయగిరి లో బయల్పడింది.

3) **ఉడిపి** :

1) కర్ణాటక లోని ఉడిపి 12 వ శతాబ్దపు ద్వైతాన్ని చెప్పిన మధ్వాచార్యుల జన్మస్థలం
2) మధ్వాచార్యులు మోక్షం పొందినట్లు చెప్పబడే అనంతశయన ఆలయం ఇచట ప్రసిద్ధం
3) 'కనకదాసు' కు కృష్ణుడు దర్శనమిచ్చిన చిన్న కిటికీ 'కనకన కిండి' ఉడిపి లోని కృష్ణాలయం లో ప్రసిద్ధి.
4) పౌరాణిక పరశురామ క్షేత్ర (అరేబియా-సముద్రం నుంచి పరశురాముడు సంపాదించిన నేల) లో ఉడిపి అంతర్భాగం.

4) **ఉరయూర్**

1) తమిళనాడు లోని తిరుచిరాపల్లి జిల్లా లో ఉంది.
2) కావేరీనది దక్షిణాన గల ఉరయూర్ తొలి చోళుల కు సంగం యుగం లో రాజధాని
3) రోమన్ సామ్రాజ్యం తో జరిగిన వర్తక సంబంధాలున్నట్లు ఇచట దొరికిన రోమన్ నాణేలు మొదలైనవి తెలుపుతున్నాయి.
4) పెరిప్లస్ దీన్ని 'అరగురు' (Araguru) అని, ఇది పెద్ద వస్త్ర వర్తక కేంద్రం అని చెప్తుంది.
5) క్రీ.శ. 5 వ శతాబ్దం ప్రాంతం నుంచి ఇది తన ప్రాధాన్యతను కోల్పోయింది.

5) **ఉత్తరమేరూర్**

1) తమిళనాడు లో చెన్నై కి సమీపం లో ఉంది.
2) క్రీ.శ. 10 వ శతాబ్దానికి చెందిన చోళ రాజు మొదటి పరాంతకుడి కాలానికి చెందిన రెండు శాసనాలకిది ప్రసిద్ధి.
3) ఈ శాసనాలు చోళుల స్థానిక స్వపరిపాలన కు సంబంధించిన సూక్ష్మ వివరాల్ని అందిస్తాయి.

4) మొదటి భాగం వివిధ కమిటీల (వారయం) ఏర్పాటు లక్ష్య సంబంధించిన నియమావళి తెలుపుతుంది. రెండవ భాగం నియమావళి కి కొన్ని సవరణాలు సూచిస్తుంది.

(1) తగర / తెర

1) మహారాష్ట్ర లోని ఉస్మానాబాద్ సమీపంలోని తెర యే తగర
2) శక - శాతవాహనుల కాలంలో ఇది గొప్ప వర్తక కేంద్రం
   విదేశీ క్రీ.శ. తొలి శతాబ్దాల్లో ఇది ప్రసిద్ధ వర్తక-వాణిజ్య & మత కేంద్రం
3) క్రీ.శ. 2వ శతాబ్దికి చెందిన స్థూపాలు బయల్పడ్డాయి.
4) తగర లో నాణేలు విధులు, దంతపు (స్త్రీ) శిల్పం, గృహోపకరణాలు పూసలు కారికాయి — తగర నగర ప్రభావాన్ని ఇవి సూచిస్తాయి.

(2) తళ్ళికోట

1) కర్ణాటక లోని బీజాపూర్ లో ఉంది.
2) క్రీ.శ. 1565 జనవరి 23 న జరిగిన రాక్షసి-తంగడి / తళ్ళికోట యుద్ధానికి ఇది ప్రసిద్ధి
3) అళియ రామరాయలు Vs. బీజాపూర్, అహ్మద్‌నగర్, గోల్కొండ, బీదరు
4) విజయనగర రాజ్య పతనానికి ముఖ్య కారణమీ యుద్ధం... ఈ యుద్ధానంతరం అరవీటి వంశస్థులు కొంతకాలం విజయనగర రాజ్యాన్ని ఏలినా అది నామమాత్రమే!

(3) తంజావూరు

1) తమిళనాడు లోని తంజావూరు చోళుల రాజధాని.
2) రాజరాజ చోళ నిర్మించిన (క్రీ.శ. 985-1012) ఇచటి బృహదీశ్వరాలయం 'ప్రపంచ వారసత్వ మాన్యుమెంట్' జాబితా లో చేరింది!
3) భారత్‌లో అతిపెద్ద దేవాలయం 'విమాన' బృహదీశ్వరాలయందే!

4) ఆలయపు లోపలి గోడలపై చిత్రాలు ఉంటాయి.
5) లంకాపూరు మార్గానికి సంబంధ విగ్రహాలకు ప్రసిద్ధి.
6) సరస్వతీ మహల్ మరో ప్రసిద్ధ అంశం.

(4) థట్టా

1) పాకిస్థాన్ లోని సింధు ప్రావిన్స్ లో ఉంది.
2) క్రీ.శ. 712 లో అరబ్ యుద్ధ విజయానంతరం అరబ్బులు థట్టాని గొప్ప విద్యా సాంస్కృతిక కేంద్రం చేశారు.
3) మహమ్మద్ ఘోరీ వల్ల ఇది ఢిల్లీ సుల్తానత్ లో భాగమైంది. MBT ఇక్కడే మరణించాడు. ఫిరోజ్ తుగ్లక్ చివరి దండయాత్ర థట్టా పైననే!
4) అక్బర్ కాలం లో థట్టా మొగలు సామ్రాజ్యం లో అంతర్భాగమైంది.

(5) టిగావా

1) మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో ఉంది.
2) కంకాలి ఆలయం తో ప్రసిద్ధి
3) నిర్మాణ ఆలయాల వాస్తుశైలి లో తొలిదశ ని కంకాలి ఆలయం చూపిస్తుంది — సమతలంపై కప్పు, చతురస్ర గర్భగుడి, లోతు (shallow) వరండా ఇందులో కనిపిస్తాయి.
4) కంకాలి ఆలయం లో గంగ, యమున నది దేవతల శిల్పాలున్నాయి.
5) ఈ ఆలయం సముద్రగుప్తుని కాలానిది గా భావిస్తున్నారు. (క్రీ.శ.)

(6) తిరుచిరాపల్లి (త్రిచి)

1) తమిళనాడు లో చెన్నై కి దక్షిణాన ఉంది.
2) క్రీ.పూ. 2 వ శతాబ్దం లో టొలెమి దీన్ని ప్రస్తావించాడు.

3) మూడు పడగల రాక్షసి సర్పాన్ని శివుడు ఈ ప్రాంతంలో వధించిన కారణం గా తిరుచిరాపల్లి అంటారు.

4) చోళులు, పాండ్యులు, పల్లవులు ... వారిపై విజయనగరాధీశులు దీన్ని ఏలారు.

5) విజయనగర రాజ్యంలో నాయకులు దీన్ని ప్రముఖ [illegible] రాజులు నిర్మించి వర్తక కేంద్రంగా వృద్ధి చేశారు.

7) తిరుపతి

1) ఆంధ్రప్రదేశ్ లో చిత్తూరు జిల్లా లో ఉంది.

2) ఇచట తిరుమల (ఏడు కొండలు) పై ప్రపంచ ప్రసిద్ధ వేంకటేశ్వరాలయం హిందువుల పవిత్ర క్షేత్రం.

3) విజయనగర రాజుల చంద్రగిరి కోట తిరుపతి లోనిదే.

4) [illegible]తీర్థం, తుంబుర తీర్థం, గోవిందరాజుల ఆలయం, రామాలయం తిరుచానూరు పద్మావతి ఆలయం, కపిల తీర్థం కపిలేశ్వరాలయం .. వీటన్నిటితో తిరుపతి 'ఆలయాల నగరం' గా పేరొందింది.

① సాకేత — కోసల క్రీ.పూ. 6వ శతాబ్దం

1) ఉత్తర కోసల రాజధాని, దేశం లోని 6 గొప్ప నగరాల్లో ఒకటి.
2) టాలెమి 'సాగెద' అని ఫాహియాన్ 'షా-చి' అని అన్నారు.
3) జాతక కథల్లో ముఖ్య నగరం గా పేర్కొనబడింది.
4) సాకేత నుంచి శ్రావస్తి కి గల రహదారి తరచూ దారి దోపిడీలు కారణంగా ప్రయాణికులకు ప్రమాదకరంగా ఉండేది.

② సాల్‌సెట్టి

1) బొంబాయి కి సమీపంలో అరేబియా లో ఒక ద్వీపం.
2) సాల్‌సెట్టి కోసం ఆంగ్లేయ పోర్చుగీసు-మరాఠాల మధ్య ఘర్షణ జరిగేది
3) సాల్‌సెట్టి ప్రత్యేక ప్రయోజనాలుగా ఉండే మార్కెట్ ప్రాంతాలకి తావిస్తుంది & మంచి రెవెన్యూ ఇచ్చే ప్రాంతం కూడా... అందువల్ల ఈస్ట్ ఇండియా కంపెనీ 1782 సాల్బై సంధి లో మరాఠా ల నుంచి బలవంతంగా సాల్‌సెట్టి సంపాదించారు.

③ సమన

1) కైతల్ పంజాబు లో ఉంది.
2) మధ్యయుగం లో వ్యూహాత్మక ఔట్‌పోస్ట్.
3) బాల్బన్ మంగోలుల్ని బియాస్ నది దాటి రాకుండా నిలువరించేందుకు సమన కోట ని బలోపేతం చేశాడు.
4) ఢిల్లీ సింహాసనానికి వచ్చే ముందు సమన గవర్నరుగా పనిచేశాడు!

(4) సంభాల్

1) ఉత్తర ప్రదేశ్ లో ఆగ్రా సమీపాన ఉంది.
2) సామ్రాజ్యం లో ఉన్నటువంటి అనేకమంది ఆఫ్ఘనులను సికందర్ లోడీ తన ప్రధానార్లలందర్ని తొలుత సంభాల్ కి తరలించి మార్చాడు.
3) అక్బరు కాలంలో సంభాల్ మీర్జాలు తిరుగుబాటు చేయగా వారిని 1566 లో అక్బరు అణచివేశాడు.

(5) సంభార్

1) సంభార్ / శాకంబరి అజ్మీర్ లోని సంభార్ సరస్సు దగ్గర ఉంటుంది.
2) క్రీ.శ. 8 వ శతాబ్దం లో చౌహాన ప్రముఖుడు సమంత సంభార్ రాజ్యాన్ని స్థాపించాడు.
3) సమంత వారసుడు అజయదేవ నేటి అజ్మీర్ ప్రాంతం లో ఒక రాజ పట్టణం కట్టాడు.
4) చౌహాన వంశ పృథ్వీరాజ్ III ఘోరీ ని క్రీ.శ. 1191 మొదటి తరైన్ యుద్ధం లో ఓడించాడు.

(6) సముగర్హ

1) ఉత్తర ప్రదేశ్ లో ఆగ్రా సమీపాన ఉంది.
2) ఔరంగజేబు & అతని సోదరుడు దారా & మొగలు సింహాసనానికై సముగర్హ యుద్ధం జరిగింది.
3) ఔరంగజేబు దారా ని చివరగా ఓడించాడు. ఔరంగజేబు మొగలు సింహాసనాన్ని ఆక్రమించడానికి ఈ సముగర్హ యుద్ధమే కీలకం!

(7) సంఘోల్

1) పంజాబ్ లో ఫతేగఢ్ సాహిబ్ జిల్లా లో ఉంది.
2) ప్రముఖ బౌద్ధ కేంద్రాల్లో ఇది ఒకటి. క్రీ.శ. 2 వ శతాబ్దపు బౌద్ధ గ్రంథంలో ప్రస్తావించబడింది.
3) క్రీ.శ. 1-2 శతాబ్దాలకు చెందిన పలు శిల్పాలు లభ్యమయ్యాయి. వీటిలో స్త్రీ శిల్పాలే ప్రధానంగా చెక్కబడి సంతాన దేవతారాధన ని సూచిస్తున్నాయి.
4) సంఘోల్ శిల్పాలు మధుర శిల్పాలకు దగ్గరగా ఉన్నాయి.
5) సంఘోల్ లో చంద్రగుప్త II పేరుతో రాగి నాణెం దొరకడం చే మొదట్లో చరిత్రకారులు అందరు అనుకున్నట్లు రాగి నాణేలు చంద్రగుప్త II వారసుల చేత గాక చంద్రగుప్త I చేతనే విడుదల చేయబడినట్లు తెలుస్తుంది!

(8) షాబాజ్‌గర్హి

1) పాకిస్థాన్ లోని పెషావర్ లో ఉంది.
2) ఎరియన్ దీనిని "బజిరియ" లేదా "బజిర" అన్నాడు.
3) ఎరియన్ ప్రకారం ఇది ఒక ప్రాచీన రాతి-నిర్మిత నగరం
4) హ్యూ.త్సాం. దీనిని "పో-లు-ష" అన్నాడు.
5) ఇక్కడ అశోకుని పెద్ద రాతి ఫలక శాసనం ఖరోష్టి లిపి లోనిది దొరికింది.

(9) శత్రుంజయ — లో శత్రుంజయ ద్వారం

1) గుజరాత్ లోని పాలితానా సమీపంలో ఇది ఉంది.
2) ఇక్కడ జైనుల 23 వ తీర్థంకరుడైన శ్రీ శత్రుంజయ పార్శ్వనాథుని భారీ నల్లరాతి విగ్రహం ఉంది.
3) శత్రుంజయ కొండ మీద దాదాపు 900 ఏళ్ల పరిధి లో కట్టబడ్డ 863 జైన ఆలయాలున్నాయి. వీటిలో అతి ముఖ్యమైంది తొలి తీర్థంకరుడైన ఆదినాథ ఆలయం.
4) జైన తీర్థాలన్నింటిలోనూ శత్రుంజయ అతి పవిత్రమైనది.

(10) శివనేరి

1) మహారాష్ట్ర లోని జున్నార్ సమీపంలో ఉంది.
2) మరాఠా పాలకుడు ఛత్రపతి శివాజీ క్రీ.శ. 1627 లో శివనేరి దుర్గంలోనే జన్మించారు.
3) శివనేరి ఒక "గిరి దుర్గం".. దీని వాలుగల, ఎత్తు చరియలు, ఎత్తు శిఖరాల కారణం గా ఇది శివాజీకి వరం గా ఉండేది.
4) శివనేరి లోని ప్రాచీన "దేవి శివాయి" ఆలయం ప్రసిద్ధి గాంచింది, శివాజీ పేరు తల్లి అమ్మవారి పేరుమీదుగా పెట్టిందే!

(11) శ్రీ సిగిరియ

1) ఇది శ్రీలంక లో ఉంది.
2) సిగిరియ లో క్రీ.పూ. 3 వ శతాబ్దపు బౌద్ధ విహారాలున్నాయి. సిగిరియ విహారాల్లోని కుడ్య చిత్రాలు అజంతా చిత్రాల పోలి ఉండడం విశేషం.

3) ఇక్కడ గార్డెన్ సిటీ, రాజభవనాలు లను శ్రీలంక రాజు కశ్యప (క్రీ.శ. 477 - 495) నిర్మించాడు.

4) ప్రస్తుతం ఆర్థర్ క్లార్క్ ఫౌండేషన్ వారి "పారడైజ్" ఇక్కడ ఆకర్షణీయం.

(12) సికంద్రా

1) ఉత్తరప్రదేశ్ లో ఆగ్రా సమీపాన ఉంది.

2) ఆఫ్ఘన్ వంశ సికిందర్ లోడీ పేరు మీద సికంద్రా -- [illegible] ఇది అక్బరు సమాధి కి ప్రసిద్ధం. 5 storeys + shape of a truncated pyramid

3) అక్బరు సమాధి నిర్మాణంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ, బౌద్ధ, జైన వాస్తు రీతులు మేళవింపబడి అక్బరు లౌకిక వాదాన్ని చాటుతున్నాయి

4) ఆ కాలం నాటి మొఘలు వాస్తుకళ పరిణామ స్థితి ని ఇది అద్భుతంగా పట్టి చూపుతుంది.

(13) సర్హిండ్

1) భారత్ లోని పంజాబు లో ఉంది.

2) లోడీల కాలంలో ఢిల్లీ సుల్తానత్ లో ప్రాంతీయ రక్షణ [illegible] కేంద్రం గా ఉండేది.

3) బాబరు సర్హిండ్ లో 'ఖాస్ బాగ్' 'సరయి' నిర్మించాడు

4) సిక్కులు బందా బహదూర్ నేతృత్వం లో తిరుగుబాటు చేసి దీన్ని ఆక్రమించారు.

5) ఇది ఫతేగఢ్ సాహిబ్ గురుద్వారా కి ప్రసిద్ధి.

(14) సిరి

1) మధ్యయుగ కాలం లో ఢిల్లీ లోని పట్టణాల్లో సిరి ఒకటి

2) అల్లావుద్దీన్ ఖిల్జీ సిరి లో ఒక కోట నిర్మించి దాన్ని తన రాజధాని గా చేసుకున్నాడు.

3) లిఖిత ఆధారాల ప్రకారం అల్లావుద్దీన్ ఖిల్జీ శరీరం సిరి లోని ఆలయ సమాధి లో ఉందని ఉన్నా... లభిస్తున్న వస్తు అవశేషాలు-ఆధారాలు దీన్ని నిరూపించడం లేదు.

(15) సిర్పు

1) వార్ధానది లో ఉంది.

2) సిర్పు ప్రాచీన నామం "సైరిభ్య" మహాభారతం, వాయుపురాణం, అష్టాధ్యాయి, దివ్యావదాన లలో ప్రస్తావించబడింది.

3) మధ్యయుగ చరిత్రకారులు "సరగాలి" గా పేర్కొన్నారు.

4) ఇది ఢిల్లీ సుల్తానుల, మొఘలు సామ్రాజ్యాల్లో అంతర్భాగంగా ఉండేది.

5) 1328 లో ఢిల్లీ వెళ్లేదారిలో తుగ్లక్ సిర్పుని దాటుకున్నాడు.

(16) సిత్తన్నవాసల్

1) తమిళనాడు లోని పుదుక్కోట్టై వాయువ్యాన ఉంది.

2) క్రీ.పూ. 2 వ శతాబ్దం, క్రీ.శ. 7 వ శతాబ్దాలకు చెందిన జైన, బౌద్ధ గుహలు బయటపడ్డాయి. వీటిలో అజంతాలోని మాదిరి చిత్రాలున్నాయి.

3) పల్లవ మహేంద్రవర్మన్ I తొలిపించిన గుహాలయం అందలి చిత్రాలు మహేంద్రవర్మన్ చిత్రలేఖనం, శిల్పాల ప్రసిద్ధి. కొందరు చిత్రాలు మహేంద్రవర్మన్ కాలం నాటివని కొందరు, క్రీ.శ. 9 వ శతాబ్దం లో దీన్ని తొలిచినట్లు కొందరు పండితులు బాగు చేయించిన శ్రీమారన్ రాజు కాలం నాటివని కొందరు పండితులు అభిప్రాయం వెలిబుచ్చారు.

(17) సోమనాథ్

1) గుజరాత్ లోని సౌరాష్ట్ర కథియవాడ్ ద్వీపకల్పం లొ ఉంది.

3) భీమదేవ సోలంకి క్రీ.శ. 10 వ శతాబ్దం లో దీన్ని నిర్మించాడు.

2) భారత్ లో 12 అతి ముఖ్య శైవ క్షేత్రాలలో సోమనాథ శివదేవాలయం ఒకటి.

4) గజనీ మహమ్మద్ క్రీ.శ. 102 లో దీన్ని దోచుకున్నాడు.

5) సోమనాథ్ దేవాలయం 6 సార్లు ధ్వంసం చేయబడి --- ధ్వంసం చేయబడిన ప్రతిసారి పునర్నిర్మించబడింది.

(18) శృంగేరి

1) కర్ణాటక రాష్ట్రం లో ఉంది.

2) ఆదిశంకరాచార్యులు 4 పీఠాల్లో మొదటిది ఇక్కడే నెలకొల్పారు.

3) శృంగేరి లో శంకరుల (శ్రీ) మఠం / శారదాపీఠం — అద్వైత మత ప్రచారం కోసం

4) శృంగేరి స్థల మాహాత్మ్యాన్ని వివరిస్తూ శంకరులు ఇక్కడ ప్రకృతి సహజ జంతు వైరాలు కూడా ఉండవని చెప్పారు.

(19) శ్రీరంగం

1) తమిళనాడు లోని తిరుచిరాపల్లి సమీపంలో కావేరి నది లోని అందమైన దీవి లో ఉంది.

2) విష్ణువు (శ్రీ) రంగనాథ రూప ఆలయమునకు ప్రసిద్ధి.

3) ఈ ఆలయాన్ని చోళ, పాండ్య, హోయసాల, విజయనగర, నాయక రాజులు వివిధ కాలాల్లో నిర్మించారు. ఫలితంగా ఏడు ప్రాకారాలు, 21 అందమైన గోపురాలు ఆలయానికి అమరాయి.

4) ఈ ఆలయం అందాల శిల్పాలు, నగల కు ప్రసిద్ధి.

౨౦ సుల్తానగంజ్

1) బీహార్ లోని భాగల్‌పూర్ జిల్లా లో ఉంది.

2) ఇది క్రీస్తు శకం 7½ అడుగుల రాగి బుద్ధ విగ్రహానికి ప్రసిద్ధి. అలంకారాల సూక్ష్మవివరాలకి, డిజైన్ల [illegible] ఇది ప్రసిద్ధిచెందింది. [illegible] కాలం — ప్రస్తుతమిది బర్మింగ్‌హామ్ మ్యూజియం లో ఉంది!

3) సుల్తానగంజ్ పాల, సేన వంశాల కాలంలో ప్రసిద్ధ నగరం. ఈ (730 A.D. నుంచి 1199 A.D. వరకు) కాలంలో ఇది ప్రముఖ వాస్తుకళా, విద్యా కేంద్రంగా ఉండేది.

౨౧ సూరత్

1) సూరత్ తపతీ నది ముఖద్వారం లో కాంబే గల్ఫ్ సమీపాన ఉంది.

2) మొగలుల ప్రధాన నౌకా కేంద్రాలల్లో ఒకటి సూరత్ లో ఉండేది.

3) సర్ థామస్ రో కమాండర్ నుంచి అనుమతి తెచ్చుకొని ఆంగ్లేయులు తమ తొలి వర్తక స్థావరాన్ని సూరత్‌లో ఏర్పాటు చేశారు.

4) సూరత్ దాని పత్తి/నూలు, సిల్క్, బ్రొకేడ్, బంగారు & వెండి వస్తువులకి ప్రసిద్ధి.

5) మధ్యయుగం లో సూరత్ ప్రాముఖ్యమైన ఓడరేవు... వస్త్రాలు, బంగారం ఎగుమతి చేసేది!

① రాయగఢ్

1) మహారాష్ట్రలోని రాయగఢ్ జిల్లాలో ఉంది.
2) ఈ కోట ఇది దుర్భేద్యం కావడాన "దుర్గేశ్వర్" గా పేరొందింది.
3) రాయగఢ్ కోట విజయనగర రాజులు, నిజాంషాహి, ఆదిల్షాహి సుల్తానుల చేతుల్లో ఉండి చివరికి శివాజీ వశమైంది.
4) క్రీ.శ. 1674 జూన్ 6 న శివాజీ ఇక్కడ పట్టాభిషిక్తుడయ్యాడు.
5) శివాజీ, అతని తల్లి జిజియాబాయిల సమాధులు ఇక్కడున్నాయి.

② రాజిం

1) ఛత్తీస్గఢ్ లో మహానది, పైరి, సొంధు నదుల త్రివేణి సంగమం వద్ద రాజిం ఉండడం చే ఇది 'ఛత్తీస్గఢ్ ప్రయాగ' గా పేరొందింది.
2) క్రీ.శ. 6 వ శతాబ్దం లో ఇది దక్షిణ కోసల, కమలక్షేత్ర, పద్మపుర గా పిలువబడి 'తివర' రాజు చే పాలించబడింది.
3) నల వంశ రాజు నిర్మించిన భారీ విష్ణ్వాలయం వల్ల ఇది గొప్ప వైష్ణవక్షేత్రమని తెలుస్తుంది.

③ కాళింజర్

- కైమూర్, వింధ్య పర్వతాలను కలిపే చాలా పటిష్టమైన అడవుల మధ్య కాళింజర్ కోట ఉంది.
- 10 వ శతాబ్దంలో చందేల్ పరమారుడు నిర్మించినట్లు తెలుస్తుంది.
- రవ్య మహేశ్వర (11 వ శతాబ్దం) శివ విఖ్యాతమైన ఆలయము.
- 17 వ శతాబ్దంలో మొఘలులు ఈ కోట ని ఖైదీల కారాగారంగా వాడుకున్నారు.
- మహావీర శిల్ప ప్రతిమలు అద్భుతంగా ఉన్నాయి.

④ రత్నగిరి

- ఒరిస్సా లో ఉంది
- హ్యూయాన్‌త్సాంగ్ రత్నగిరి లో 'పుష్పగిరి' అనే బౌద్ధ విశ్వవిద్యాలయం విలసిల్లుతున్నట్లు చెప్పాడు.
- క్రీ.శ. 6 – 12 శతాబ్దాల మధ్య ఇక్కడ రెండు గొప్ప బౌద్ధ విహారాలు వెలుగొందాయి.
- రత్నగిరి రంగు గాజులకు ప్రసిద్ధి
- ఒరిస్సా గుహల అంతర్గత భాగంలోని అద్భుత బౌద్ధ శిల్ప ఆకృతులు రత్నగిరివే అనవచ్చు.

⑤ రోహ్‌తాస్

- బీహార్ లోని రోహ్‌తాస్ దాని దుర్భేద్యతకు ప్రసిద్ధి.
- ~~ఈ~~ కోట గొప్ప హైందవ వాస్తు, ఇండో-ఇస్లామిక్ వాస్తు చూపుతుంది.
- షేర్‌షా సూర్ దీన్ని తనకి సర్వ రక్షణగా భావించాడు.
- తర్వాతి కాలంలో మొగలులు దీన్ని తమ ఆయుధ కేంద్రంగా చేసుకున్నారు.
- మాన్‌సింగ్, షేర్‌షా, మీర్ ఖాసిం, 1857 తిరుగుబాటు కాలంలో అమర్‌సింగ్ అనుచరులు ఈ కోటను ఉపయోగించుకున్నారు!

⑥ రూప్‌నాథ్

- మధ్యప్రదేశ్ లోని జబల్‌పూర్ దగ్గర్లో ఉంది.
- అశోకుని చిన్న శిలాశాసనానికి ప్రసిద్ధి.
- రూప్‌నాథ్ లింగం ఇక్కడ ఉంది. శైవులకి పవిత్రక్షేత్రం.
- ప్రయాగ నుంచి బరూచ్ కి గల ప్రాచీన వర్తక మార్గం తప్పనిసరిగా రూప్‌నాథ్ మీద నుంచి వెళ్ళి ఉండాలి.

① ఓర్ఛా

- మధ్యప్రదేశ్ లో ఉంది.
- 16 వ శతాబ్దంలో బుందేల రుద్రప్రతాప్ సింగ్ దీని నిర్మించాడు.
- బీర్‌సింగ్ బుందేలా జహంగీరుకు మంచి స్నేహితుడైనా వీరి తర్వాతి కాలం లో మాత్రం బుందేలులు మొఘలులకు సామంతులుగా మారారు. ఔరంగజేబు ఛత్రసాల్ బుందేలా మొఘల్ కు బాగా ఇబ్బంది పెట్టాడు.
- చంద్రశేఖర్ ఆజాద్ "హమీద్ స్మారక్" ఇక్కడే ఉంది.

② పాంచాల

- ఆధునిక బరేలి, బదౌన్, ఫరూఖాబాద్ జిల్లాల క్రీ.పూ. 6 వ శతాబ్దం లోని మహాజనపదము పాంచాల.
- అహిచ్ఛత్ర, కాంపిల్య దీని రాజధానులు
- మహాపద్మనందుని కాలం లో ఇది మగధ రాజ్యంలో కలుపబడింది.
- అశోకుడు ఇక్కడి సంకిస లో పెద్ద స్తంభాన్ని వేయించాడని ఫాహియాన్ పేర్కొన్నాడు.

③ పండరీపురం

- మహారాష్ట్ర లో చంద్రభాగ / భీమానది నది ఒడ్డున ఉంది.
- పాండురంగడు లేదా విఠోబా అనే విష్ణుమూర్తి అవతార ఆలయానికి ప్రసిద్ధి.
- నామదేవుడు, జ్ఞానేశ్వరుడు, ఏకనాథుడు, తుకారాం వంటి వారంతా విఠోబా భక్తులే.
- పుండలీక్ అనే విఠోబా భక్తుని ఆలయం కూడా ఇక్కడ ఉంది.
- విఠోబా ఆలయం చాలా పురాతనమైనది, ఆరు గేట్లు కలిగి ఉంటుంది.

(4) పండువా

- క్రీ.శ. 1338-1500 మధ్య బెంగాల్ లో శక్తి కేంద్రంగా వెలుగొందింది
- క్రీ.శ. 14 వ శతాబ్దంలో సికిందర్ షా నిర్మించిన "అదీనా మసీదు" కి ప్రసిద్ధి.
- ఆర్చ్ భాగాలను అలంకరించిన అదీనా మసీదు మక్సూరా బెంగాలీ ఇస్లామిక్ వాస్తుకళ కు ప్రతినిధి.
- ఏకలాఖీ మసీదు, కుతుబ్ షాహీ మసీదులు కూడా ఇక్కడ ఉన్నవి.

(5) పనాజి / పంజిమ్

- గోవా రాజధాని, మాండవి నది తీరం లో ఉంది.
- క్రీ.శ. 1510 లో పోర్చుగీసు వారు గోవాని జయించారు
యూసఫ్ ఆదిల్షా నుంచి సంపాదించి పనాజి ని రాజధాని చేశారు.
